Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, జనవరి 22, 2025 | సంపుటి - 20 | సంచిక 112 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

వి లేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## ట్రంప్ దూకుడు నిర్ణయాలు

- గంటల్లోనే నలుగురు సీనియర్ అధికారులపై వేటు
- గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరు మార్పు
- గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ట్రంప్ ఆదేశం
- పలు అంశాలపై కీలక ఆదేశాలు
- దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు



2

వాషింగ్టన్ : రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, దేశంలో వాక్ స్వాతంత్యంపై ఉన్న సెన్సార్ తొలగింపు, కొన్ని రోజులపాటు అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఉత్వర్వులు జారీ చేశారు. జో బైడెన్ ప్రభుత్వం జారీ చేసిన దాదాపు 78 నిర్ణయాలను రద్దుచేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేశారు.

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



2

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో
# భారీ ఎన్‌కౌంటర్

### ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి

- చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు
- నక్సల్స్ లేని భారత్ దిశగా అడుగులు అంటూ అమిత్ షా ట్వీట్





ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నారు. చిత్తూరు జిల్లావాసి అయిన చలపతిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కు చేరిందని పోలీసులు వెల్లడించారు.

రాయపూర్ : మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిసు న్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తెల్లవారుజామున జరిపిన గాలింపులో మరో 14 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ లాంటిదన్నారు. మన భద్రతా బలగాలకు ఇదో గొప్ప విజయం అని అమిత్ షా వెల్లడించారు. దేశంలో నక్సలిజం చివరి దశలో ఉందని ఎద్దేవా చేశారు. 2లో



2

## మహాకుంభమేళాలో భారీగా భక్తులు

- లక్షలాదిగా తరలివచ్చి పుణ్యస్నానాలు
- 50 లక్షల మందికి అన్నదానం చేయనున్న ఆదానీ

ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో మహాకుంభమేళా మరింత వైభవంగా జరుగుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక సంఘటనలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ మహాకుంభ మేళాకు భారత్‌తోపాటు

## రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై చేయిచేసుకున్న ఎంపీ ఈటల

మేడ్చల్ మల్కాజిగిరి : రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు.



2లో

# దావోస్‌లో పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం




హైదరాబాద్ : కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. 2లో

## పదేళ్లల్లో ఒక్క రేషన్ కార్డయినా ఇచ్చారా

- ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం
- ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం

పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్‌ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని మంత్రి అన్నారు.

హైదరాబాద్ : గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు పెట్టుకోవాలని 2లో



## బీఆర్‌ఎస్ పార్టీ కీలక నిర్ణయం

- నగర మేయర్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం
- ఎమ్మెల్యే తలసాని నివాసంలో కార్పోరేటర్ల భేటీ
- హాజరైన నగర బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

బీఆర్‌ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్‌ఎంసీ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో నగర ఎమ్మెల్యేలు దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్‌ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు చర్చించారు.

హైదరాబాద్ : ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్‌ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్‌ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. 2020, డిసెంబర్‌లో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి మిగతా 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

- కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
- రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
- సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్

2

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు.

## యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి

- బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్



న్యూఢిల్లీ : భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చుకుందని ఆరోపించారు. 'భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్‌సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. మిగతా 2లో

# ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

సీఆర్‌పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని షా చెప్పారు. అయితే, ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19వ తేదీ రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతుంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 16 మంది మావోలు మరణించగా.. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డూ, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

# మహాకుంభమేళాలో భారీగా పాల్గొంటున్న భక్తులు

విదేశాల నుంచి కూడా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. దీంతో కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు గౌరవాన్ని పెంచుతుంది. ఈసారి ఈ మహా సంగమంలో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కూడా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మహాకుంభ మేళా వేడుకలకు ఓ ప్రత్యేకత తీసుకురాబోతున్నారు. ఆయన త్రివేణి సంగమంలో పూజలు నిర్వహించిన అనంతరం, 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేయబోతున్నారు. ఈ ప్రసాదాన్ని ఆయన స్వయంగా తన చేతులతో పంపిణీ చేయనున్నారు. అదానీ గ్రూప్, ఇస్కాన్, గీతా ప్రెస్‌ల సహకారంతో, మహాకుంభ మేళాలో లక్షలాది మందికి ఉచిత ప్రసాదం, ఆహార సదుపాయాలను అందించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ అదానీ ఈ రోజు ప్రయాగ్‌రాజ్ చేరుకోనున్నారు. అక్కడ ఆయన ఇస్కాన్ పండల్‌లో కొనసాగుతున్న భండారాలో సేవ చేస్తారు. దీంతోపాటు అదానీ గ్రూప్ పాఠశాలలు, ఆస్పత్రులు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఆయన మహాకుంభ మేళాలో 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేసి, సామాజిక బాధ్యతను మరింత ప్రగాఢంగా అనుభూతి చెందనున్నారు. ఈ వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికత, విశ్వాసాన్ని పెంచేలా ఉంటాయని చెప్పవచ్చు. మహాకుంభ మేళాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో.. అనేక మతాల, సాంప్రదాయాల సమ్మిళితంగా మనసులను సాకారం చేసేందుకు ఇది ఎంతో మంచి అవకాశం. అదానీ ప్రస్తుత కార్యాచరణతో భక్తులకు తన సేవలను అందించడంలో భాగంగా, ఇస్కాన్, గీతా ప్రెస్ వంటి సంస్థలతో కలిసి అనేక దాతృత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళా వేడుకల్లో పలు ప్రముఖ వ్యక్తులు కూడా పాల్గొంటున్నారు. ఇటీవలే ఇన్ఫోసిస్ గ్రూప్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన భార్య, రాజ్యసభ ఎంపీ సుధా మూర్తి కూడా ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. సుధా మూర్తి ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్‌లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మహారాజా టెంట్‌లో బస చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ మహా కుంభమేళాలో 8 కోట్ల 30 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యస్నానం చేశారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు ఈ కార్యక్రమం భద్రత కోసం స్థానిక పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 10,000 మందికి పైగా సిబ్బందిని మోహరించారు. తదుపరి కీలకమైన 'స్నాన్' తేదీలు: జనవరి 29 (మౌని అమావాస్య – రెండవ షాహి స్నానం), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి – మూడో షాహి స్నానం), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహా శివరాత్రి).

# పదేళ్లల్లో ఒక్క రేషన్ కార్డయినా ఇచ్చారా

ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# రాహుల్, ప్రియాంకలు శక్తి స్వరూపులు

### ఒకరు యువశక్తి....మరొకరు మహిళా శక్తి

### కీర్తించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

బెంగళూరు : కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలను ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శక్తి స్వూరుపులగా కొనియాడారు. ప్రియాంక 'స్త్రీ శక్తి'కి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'కి చిహ్నాలుగా పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావిలో నిర్వహించిన 'గాంధీ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ప్రసంగించారు. 'స్వాతంత్ర్య పోరాటయోధులు కిత్తూరు రాణి చెన్నమ్మ, ఝాన్సీ లక్ష్మీ బాయ్‌తో ప్రియాంకను ప్రజలు పోల్చుకుంటున్నారు. ప్రియాంక స్త్రీ శక్తికి చిహ్నం. ఆమె ఎంతో దృఢమైన మహిళ. తన తండ్రి రాజీవ్ గాంధీ మరణం తర్వాత ఆమె తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. బెళగావి బిడ్డ కిత్తూరు రాణి చెన్నమ్మ గొప్ప మహిళ. ఆమె ప్రజల కోసం ఎంతో పోరాటం చేశారు. ప్రస్తుతం భాజపా, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రియాంక పోరాడుతున్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. 'ప్రియాంక స్త్రీ శక్తికి.. రాహుల్ గాంధీ యువశక్తికి చిహ్నం. మేమంతా ప్రజల వెంటే ఉంటాం' అని అన్నారు. ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబమే లక్ష్యంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# ట్రంప్ దూకుడు నిర్ణయాలు

చైనా నుంచి పనామా కాలువను తిరిగి చేజిక్కుంచుకుంటామని స్పష్టం చేశారు. దాంతో చైనాతో వివాదానికి ముగింపు పలికే ప్రసక్తే లేదనే సంకేతాలు వచ్చాయి. కొన్ని ఉత్వర్వులు జారీ చేసిన అనంతరం ట్రంప్ కొన్ని పెన్నులను గాల్లోకి విసరగా అక్కడున్న వారు వాటిని అందుకునేందుకు పోటీ పట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లుగా ప్రకటిస్తూ ఉత్వర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలిరోజే డబ్ల్యూహెచ్‌వోతో సంబంధాలను తెంచుకోవడం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలతో ఒకటి. మెక్సికో గల్ఫ్‌ను అమెరికా గల్ఫ్‌గా పేరు మార్చే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకు సంబంధిచిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, కెనడాలపై ఉక్కుపాదం మోపారు. ఫిబ్రవరి 1 నుంచి మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం పన్నులు విధిస్తూ ట్రంప్ ఉత్వర్వులు జారీ చేశారు. సరిహద్దులో అక్రమ వలసల్ని నివారించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. గతంలో అమెరికాలో జన్మించే పిల్లలకు దేశ పౌరసత్వం లభించేది. ఈ చట్టాల్లో సవరణ తీసుకొస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దేశంలోకి తల్లిదండ్రులు అక్రమంగా ప్రవేశిస్తే.. వారికి జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ప్రకటించారు. ఇప్పటివరకూ దేశంలోకి అక్రమంగా వచ్చిన వారికి పుట్టిన సంతానానికి సైతం పౌరసత్వం లభించేలా ఉన్న అమెరికా చట్టాలలో ట్రంప్ ప్రభుత్వం మార్పులు తీసుకొస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఎన్నిక అనంతరం క్యాపిటల్ లో జరిగిన దాడి కేసులో ఇరుక్కున్న రిపబ్లికన్లకు ఊరట కల్పించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణం చేసన ట్రంప్ ఎన్నికల హామీ మేరకు 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్ష కల్పిస్తూ, వారిపై పెండింగ్‌లో ఉన్న కేసులు కొట్టివేయాలని అటార్నీ జర్నల్‌ను ఆదేశించారు. బైడెన్ హయాంలో దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై కొంతమేర నియంత్రణ ఉండేది. చట్టప్రకారం హద్దు దాటి మాట్లాడేందుకు అవకాశం లేదు. తాజాగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై సెన్సార్ తొలగిస్తూ సంతకం చేశారు. చైనా ఆధీనంలో ఉన్న పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు. పరిపాలనలో తనకు పూర్తి నియంత్రణ వచ్చే వరకు అధికారులు సొంతంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

హైదరాబాద్ : ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ. 15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం

కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మిని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు. లా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మి రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మిపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది. రోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్ధమవుతోన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

హైదరాబాద్ : ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. బడ్జెట్ కేటాయింపులు, లోన్స్ ద్వారా నిధులు సమకూర్చినట్లు రామకృష్ణారావు సమాధానం ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న కమిషన్ ప్రశ్నకు.. పరిశ్రమలకు, ఇతర అవసరాలకు నీళ్లు అమ్మి రెవెన్యూ జనరేట్ చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని రామకృష్ణ చెప్పినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ÷ల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని.. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ లోన్స్ తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024- 25 ÷నాన్షియల్ ఇయర్లో రూ. 7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ. 6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడించారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణా రావు తెలిపారు. కాగా.. గతంలోనే ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు, ఇంజనీర్లతో అఫిడవిట్‌లను తీసుకుంది కమిషన్. ఆ అఫిడవిట్‌లను ముందు పెట్టుకునే కమిషన్ బహిరంగ విచారణ చేస్తోంది. గత జూలైలోనే విచారణకు రావాల్సిందిగా రామకృష్ణారావుకు కమిషన్ నోటీసులు ఇచ్చింది.

# రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌పై చేయిచేసుకున్న ఎంపీ ఈటల

ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# దావోస్‌లో పెట్టుబడుల వేట

యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి

పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు' అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియో పోస్టు పెట్టారు. '28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బిహార్‌కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం' అని హామీ ఇచ్చారు. కాగా.. గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు" అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సహాయం, ఉచిత విద్యుత్ నిలిపివేస్తారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం 'సంకల్ప్ పాత్ర-2'ను బీజేపీ లోక్‌సభ ఎంపీ అనురాగ్ ఠాకూర్ మంగళవారంనాడు విడుదల చేశారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఇచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటుకు మేనిఫెస్టో వాగ్దానం చేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి. ఢిల్లీలో 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

# '50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం'
# సదస్సుకు తరలిరండి



50 ఏళ్ళుగా తెలుగునేలపై సాగుతున్న విప్లవ విద్యార్థి ఉద్యమం సమాజంలో అనేక మార్పులు తీసుకవచ్చిందని పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. '50 ఏళ్ళ విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం' పై ఫిబ్రవరి 20, 21 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విన కేంద్రంలో జరగనున్న సదస్సు నేపథ్యంలో ఈ రోజు సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో హరగోపాల్ మాట్లాడారు.

అనేక త్యాగాలతో సాగిన విప్లవ విద్యార్థి ఉద్యమం గురించి నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విప్లవ విద్యార్థి ఉద్యమం ఒక్క విద్యా వ్యవస్థలోనే కాకుండా సమాజంలోని ప్రతీ వ్యవస్థపై ప్రభావం చూపిందన్నారు. నాటి విద్యార్థులు ప్రతి క్షణం సమాజ మార్పుకోసం ఆలోచించారని, అందుకోసమే కృషి చేశారని హరగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రసంగించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షుడు విరాహత్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాల్సిన అవసరాన్ని విప్లవ విద్యార్థి ఉద్యమం నిరూపించిందని, సమాజంలోని అన్ని వర్గాల కోసం విప్లవ విద్యార్థులు పోరాడుతున్నారని ఆయన అన్నారు.? ఫిబ్రవరి 20, 21 వ తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విన కేంద్రంలో జరగనున్న సదస్సును విజయవంత చేయాలని ఈ సమావేశం విద్యార్థులకు పిలిపునిచ్చింది. ఈ మీడియా సమావేశంలో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్, టీయూ డబ్ల్యూ జే అధ్యక్షుడు విరాహత్ లతో పాటు రచయిత అర్విణి రాజేంద్ర ప్రసాద్, సామాజిక కార్యకర్త సజయ, పూర్వ విప్లవ విద్యార్థులు డాక్టర్ శ్రీనివాస్, సాంభమూర్తి, అనల, ఝాన్సీ, మల్లారెడ్డి, రవి నర్ల, ఎంవీ రమణ పాల్గొన్నారు

## సదరం సర్టిఫికెట్ 24 గంటలలో పొందవచ్చు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ఇకనుంచి సదరన్ సర్టిఫికెట్ కేవలం 24 గంటల్లో పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు క్యాంపుకు హాజరైన తరువాత జారీ చేసే సదరం సర్టిఫికెట్ గతంలో రోజుల తరబడి సమయం పట్టేదని, ఇక నుంచి కేవలం 24 గంటల వ్యవధిలో జారీచేసి అందించడం జరుగుతుందని ఈ ధ్రువత్రాలను కలెక్టరేట్లోని (ఐ.డి.ఓ.సి) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో 24 గంటల తర్వాత పొందవచ్చని ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## వాహన డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి

**- జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగారావు**



గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : ప్రమాదాల బారిన పడకుండా కాపాడలంలో డ్రైవర్లదే కీలకమని, వారు బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రయాణికులను తరిలించే డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగారావు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం గోదావరిఖనిలోని టాటా ఏస్, టాటా మ్యాజిక్ డ్రైవర్లు, స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్టు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి రంగారావు మాట్లాడుతూ వాహనాలను అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్లను తప్పక పాటించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా రామగుండం మునిసిపల్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు టాటా మ్యాజిక్ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి కళాకారుల సాంస్కృతిక బృందం దయానర్సింగ్ ఆధ్వర్యంలో పాటలు పాడిరిరి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్‌రావు, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్, ముగ్గురు ఎఎంవిఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**మున్సిపల్ చైర్పర్సన్ సంగి సతెమ్మ**



ధర్మపురి, జనవరి 21, (ది క్రైమ్ న్యూస్): ప్రజాపాలనలో భాగంగా వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ సంగి సతెమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో ని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డులలో ప్రజా పాలన వార్డ్ సభ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని చైర్పర్సన్ సతెమ్మ తెలిపారు. వార్డ్ సభ మీటింగ్ లో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డ్ అప్లికేషన్ మరియు సవరణలు అంశాల పైన వార్డుల వారిగా తీర్మానించడం జరిగింది. మరియు నూతన అప్లికేషన్స్ స్వీకరించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ సంగి సతెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ చిత్ర, మరియు అగ్రికల్చర్ ఆఫీసర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్స్ వేణుగోపాల్, సంతోషి, కిరణ్మయి, కార్తీక్, సుధాకర్, వార్డ్ ఆఫీసర్లు, ప్రాతికేయులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



శామీర్ పేట, జనవరి 21 (ది క్రైమ్ న్యూస్) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఆర్టిజన్ లను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 19575 మంది విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ లను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలని తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సి కార్యాలయం ముందు ఆర్టిజన్స్ చేపట్టిన 2 వ రోజు దీక్షను సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పాల్గొని మద్దతు ప్రకటించారు. అనంతరం తాండ్ర సదానందం మాట్లాడుతూ గత 18 సంవత్సరాల పై బడి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఆర్టిజన్ లను పర్మనెంట్ చేస్తామని చెప్పి చేయక పోగ నిండు అసెంబ్లీలో పర్మనెంట్ చేశామని అబద్ధం చెప్పడం జరిగిందని, అప్పుడు ఈవిషయాన్నీ ప్రశ్నించిన మల్లు బట్టి విక్రమార్క ఇప్పుడున్న డిప్యూటీ సీఎం వీరికి కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వీరి డిమాండ్స్ పరిష్కారం చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఐనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీరి డిమాడ్స్ ను పరిష్కారం చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందరన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టిజన్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్య అర్హతలను బట్టి వారికీ ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రభుత్వఉద్యోగులకు వర్తించే బెనిఫిట్స్ అన్ని వీరికి కల్పించాలని సిపిఐ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా వారి పోరాటంలో సిపిఐ పార్టీ అగ్రభాగాన ఉంటదన్నారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మనసుకుమార్, కళ్ళేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయింపు.



యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్): స్థానిక సీ.ఈ.ఆర్ క్లబ్ లో మంగళవారం సింగరేణి రామగుండం రెండవ డివిజన్ యాజమాన్యం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించింది. ఉత్తర తెలంగాణ రామగుండం మూడవ డివిజన్ కార్యాలయంలో, ఓసిపి.2, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు లలో విధులు నిర్వహిస్తున్న ఇప్పటివరకు క్వార్టర్లు లేని కార్మికులకు, క్వార్టర్ల మార్పిడి కోరుకునే వారికి యాజమాన్యం క్వార్టర్లు అలాట్ చేసింది. ఉదయం నిర్వహించిన ఈ క్వార్టర్ కౌన్సెలింగ్ లో 969 క్వార్టర్లకు గాను 136 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, ఇందులో 56 మంది హాజరయ్యారు. ఇక ఇందులో 44 మంది ఉద్యోగులకు క్వార్టర్ల ను యాజమాన్యం కేటాయించింది. ఇక ఈ క్వార్టర్ కౌన్సెలింగ్ లో డివిజన్ ఎస్.ఓ టూ జీఎం రాముడు, ఏఐటియుసి నాయకుడు జి.రవీందర్, డిజిఎం (పర్సనల్) %ఉ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ ఈవోను సస్పెండ్ చేయాలి.

**- ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్.**



కాళేశ్వరం, జనవరి -21:(ది క్రైమ్ న్యూస్) : మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ సోమవారం రోజున కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం గర్భగుడిలో ఒక ప్రైవేట్ పాటను చిత్రీకరించడం జరిగింది, దీనిపై ఆలయ ఈఓ మరియు సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని, పాటను చిత్రీకరించినటువంటి వాళ్లపై హిందూ చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకొని పాటను నిషేధించాలని డిమాండ్ చేశారు. గర్భగుడి తలుపులు బిగించి భక్తులు లోపలికి పోకుండా అడ్డుకొని, లోపల ఉన్న భక్తులను బయటకు పంపించి, పాటను చిత్రీకరించడం జరిగిందన్నారు. గుడి ప్రాంగణంలోనే భక్తుల మొబైల్ ఫోన్స్ ఇతర వస్తువులను గుడిలోకి పోనీయకుండా బోర్డులు పెట్టించిన ఈవోపై మరియు సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.లేదంటే అన్ని ప్రజాసంఘాలను, హిందూ సంఘాలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

**జాబితాల్లో పేర్లు లేని వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ..**
**బీఆర్ఎస్ ఆందోళనలు మాని ఆత్మ పరిశీలన చేసుకోవాలి..**
**ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**





సుల్తానాబాద్, జనవరి 21( ది క్రైమ్ న్యూస్): అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించని పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ1 వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సన్నవడ్ల కు రూ.500ల చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. ఇలాంటి ఏ సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయని బీఆర్ఎస్ రైతు దీక్షల పేరిట మొసలి కన్నీరు కారుస్తోందని ఎమ్మెల్యే విజయరమణ రావు ధ్వజమెత్తారు. 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేసిన ఆ పార్టీ అగ్రనాయకత్వం ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఆందోళనలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దానాయక దామోదర్ రావు , చిలుక సతీష్, జాని, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బందారి రమేష్, పన్నాల రాములు, సంపత్ రావు, సందీప్, రాజు, రాజి రెడ్డి, ఎంపిడిఓ, ఎమ్ ఆర్ ఓ. ,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీజన్ల విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలి

**విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**




పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దపల్లి పట్టణం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థలో ఆర్టిజన్ ను వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతుగా మంగళవారం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ విద్యుత్ సంస్థ ఆర్టీజన్స్ ను వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు.ఒకే సంస్థలో ఆర్టిజన్లను ఒక్కరకంగా, ఉద్యోగస్తులకు ఒక్క రకంగా చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆర్టీజన్ల యొక్క విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది నిన్న మొన్నటి సమస్య కాదని గత 18 సంవత్సరాలుగా ఆర్టిజన్స్ గా వ్యవహరిస్తున్న వారికి రేగులరైజ్ చేయక పోయేసరికి వారికి సమాన గౌరవం దక్కడం లేదన్నారు. రెగ్యులర్ ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందుతున్నాయి వారు మరణిస్తే వారి పిల్లలకు చదువుకు తగిన ఉద్యోగాన్ని ఇవ్వడం జరుగుతుంది అదే ఆర్టిజన్లు సమానమైన పని చేస్తున్నారు కాని వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందడం లేదని, కనీసం రిటైర్మెంట్ అయినప్పుడు కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ లభించడం లేదని వీళ్ళందరికీ తగినటువంటి బెనిఫిట్స్ రావాలని రెగ్యులరైజ్ వెంటనే చేయాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో హోలరి జనులందరికి రెగ్యులర్ చేస్తామని తెలియజేయడం జరిగిందని, ఆర్టిజన్లందరూ వారి జేబులో నుండి డబ్బులు పెట్టుకొని చిన్న మధ్య తరగతి కుటుంబంలో నుండి హైకోర్టుకు వెళ్లి రెగ్యులరైజ్ చేయాలని పోరాటం చేశారని, హైకోర్టు కూడా వీరందరికి తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని తీర్పును కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కచ్చితంగా ఆర్టిజన్ల అందరికీ రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు కానీ ఒట్టు వేయించుకొని అధికారంలోకి వచ్చిక వీరి సమస్య పట్టించుకోకుండా ఉంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి 24 గంటల కరెంటును ఇవ్వలేకపోతున్నారని, మీకు 24 గంటలు కరెంట ఇవ్వడం చేత కాదని అర్థమైందని, మేము దాన్ని వదిలిపెట్టబోమని అన్నారు. కనీస వేతనమైన ఇవ్వండి అంటూ డిమాండ్ చేస్తున్న ఆర్టిజన్లు లను రెగ్యులరైజ్ చేసేంతవరకు వారికి బిఆర్ఎస్ తరఫున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద కల్వల మాజీ వార్డ్ మెంబర్ చింతల సంతోష్, ఎమ్ డి. సొహెల్,చిట్టవేని వినీత్ , దాసరి సతీష్, శ్రీను, ఆముదల అరుణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## కాలుష్యంపై కానరాని హామీలు !

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజీవ్రాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్ధాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు.గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజీవ్రాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్టాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ ఎన్నికలు



### ఆప్ ప్రజాదరణకు గండికొట్టేలా బిజెపి యత్నాలు

### సిఎం అభ్యర్థిని ప్రకటించడంలో పార్టీల వైఫల్యం

న్యూఢిల్లీ : ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో ఢిల్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది. మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్ కేజీవ్రాల్ అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశింపలేరు.దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజీవ్రాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు. కేజీవ్రాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసే ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజీవ్రాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

# బీఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగింపు

### అధికారులను ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు

### బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు

నల్లగొండ : నల్లగొండలో కేటీఆర్ రైతు మహాధర్నా ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ధర్నాకు పోలీసులు అనుమతించలేదు. అయితే అప్పటికే నల్లగొడ పట్టణంలో ధర్నాకు సంభందించి ఫెక్సీని బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కాగా, అర్ధరాత్రి వాటిని తొలగిస్తుండగా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించారు. అయినప్పటికి అధికారులు ఫ్లెక్సీని తొలగించారు. కాంగ్రెస్ చెత్త రాజకీయాన్ని ప్రశ్నించేందుకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేరుకున్నారు. అయినప్పటికి మున్సిపల్ కమిషనర్ స్పందించలేదు. మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తుండటంతో కమిషనర్ ఛాంబర్ లోనే పార్టీ కౌన్సిలర్లు, నేతల్తో కలిసి భూపాల్ రెడ్డి బైఠాయించారు. కాగా, మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళనలో హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. బీఆర్ఎస్ నేతలపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పూల కుండీలు విసురుతూ దాడికి యత్నించారు. కాంగ్రెస్ నేతల దౌర్జన్యంపై పోలీసులు చూస్తూ ఉండి పోయారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మాజీ ఎమ్మెల్యే కంచర్లతో సహా బీఆర్ఎస్ నేతలను బలవంతంగా అరెస్ట్ చేశారు. పోలీసులతో తీవ్ర తోపులాటలో భూపాల్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలు మున్సిపాలిటీ కార్యాలయంలోనే ఉండటం గమనార్హం.

# కేంద్రం నుంచి బడ్జెట్ కేటాయింపులపై ఆశ

### రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై శాఖల కసరత్తు

అమరావతి : కేంద్రం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో ప్రతిపాదనలకు సింబంధించి ఇప్పటికే నివేదికలు అందచేశారు. కేంద్రం నుంచి వివిధ రంగాలకు రాబట్టాలనుకున్న మొత్తాలకు లెక్కలు వేసి పంపించారు. ఇక రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించి కసరత్తుచేస్తున్నారు. వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖలు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. కీలక శాఖల నురచి ఇరదుకోసం భారీ ప్రతిపాదనలే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోరది. అది ఎంతలా అరటే కేటాయిరపులకు వీలు కాని విధంగా ఈ ప్రతిపాదనలు ఉరటున్నట్లు సమాచారం. వాస్తవానికి కావాల్సిన మొత్తం కన్నా అధికంగా నిధులు కోరుతున్నట్లు తెలిసిరది. ప్రధానంగా కొన్ని పెద్ద శాఖలు సిద్ధం చేస్తున్న ప్రతిపాదనలైతే వేల కోట్లలో ఉరటున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మూడో వారంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికోసం ఇప్పటికే అన్ని శాఖలకు ఆర్థికశాఖ నిర్ధిష్ట మార్గదర్శకాల తో సర్క్యులర్ జారీ చేసిరది. ఏయే రంగాల్లో, ఎలారటి తరహాలో ప్రతిపాదనలు పంపిరచాలన్నది కూడా స్పష్టం చేసిరది. అనేక శాఖలు ఈ మార్గదర్శకాలను పట్టిరచుకోకుండానే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారర. ప్రధానంగా నీటిపారుదల, పంచాయితీరాజ్, పట్టణాభివృద్ధి, విద్య, వైద్యం వంటి శాఖలు తయారుచేస్తున్న ప్రతిపాదనలు పరిమితి దాటి ఉరటున్నట్లు తెలిసింది. అలాగే చిన్న చిన్న శాఖలు కూడా అవసరాలకు మిరచే ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలుస్తోరది. గతేడాది వ్యయానికి అనుగుణంగానే కొత్త ప్రతిపాదనలు ఉరడాలన్నది ఆర్థికశాఖ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. కేటాయిరచిన నిధులు ఎరత, విడుదల చేసిన మొత్తం, అరదులో ఖర్చు చేసినది ఎరత అన్నది అధ్యయనం చేసిన తరువాతే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్దేశించింది.

# కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం

### పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్ షూట్

కాళేశ్వరం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా ఆలయంలో సెల్‌ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించనివ్వరు. అలాంటిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులను సైతం బయటే నిలిపివేయడం గమనార్హం. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. ఒక శివలింగానికి కాళేశ్వరుడు, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధక్షేత్రంగా అభివృద్ధి చెందిన దేవాలయం ఇది. కాబట్టి విద్యానాథుడు దీన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

### మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ఘటన

మహబూబ్‌నగర్ : వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది.

# దరిద్ర నారాయణ సేవ

'దానం నామ న్యాయార్జిత ధన ధాన్యాదేః శ్రద్ధయా అర్థిభ్యః ప్రదానమ్' అని చెబుతుంది 'శాండిల్యోపనిషత్తు'. దానమంటే న్యాయంగా సంపాదించిన ధనధాన్యాదులను శ్రద్ధతో అర్థిజనులకు ఒసగడం%ౌ% అని భావం. దానం ఎటువంటిది ఇవ్వాలంటే న్యాయంగా సంపాదించిందని, ఎలా ఇవ్వాలంటే కసురుకోకుండా శ్రద్ధతో ప్రేమతో ఇవ్వాలని పై శ్లోక తాత్పర్యం. ఈ ఉపనిషత్ వాక్యానికి అద్దం పట్టే ఒక మహాత్ముని దయార్ద్ర హృదయాన్ని పరిశీలిద్దాం. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం 'కాశీ'లో చాలా సంవత్సరాల కిందట ఒక నేతపనివాడు ఉండేవాడు. అతను ఏరోజు నేసిన దుస్తులను ఆ రోజే అమ్మి, ఆ డబ్బుతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. దుస్తులు అమ్ముడుపోని రోజు ఆ కుటుంబం పస్తుండేది. ఒకరోజు మామూలుగా దుస్తులు తీసుకొని బజారుకు బయల్దేరాడు ఆ నేతగాడు. 'ఏమండీ! ఇవాళ్లయినా డబ్బులు తెస్తారా! పిల్లలు నిన్నటినుంచీ ఆకలితో అలమటిస్తున్నారు' అన్నది ఆ ఇంటి ఇల్లాలు. ఆయన 'అలాగే!' అని బయల్దేరాడు. వీధులన్నీ తిరిగినా వస్త్రాలను ఎవరూ కొన్న పాపాన పోలేదు. అయినా విసుక్కోకుండా వీధుల్లో తిరుగుతూనే ఉన్నాడు. ఇంతలో ఒంటిపై సరిగ్గా దుస్తులు కూడా లేని ఒక బీద బ్రాహ్మణుడు అతనికి తారసిల్లాడు. నేతపనివాడి చేతిలోని వస్త్రాన్ని చూసి, దానిని తనకు 'దానం ఇవ్వ'మన్నాడు. ఆ బీదవాణ్ని చూసి నేతగాడు జాలిపడ్డాడు. తన ఇంటి పరిస్థితి మరచిపోయి వస్త్రాన్ని అతనికి దానం చేస్తాడు. పేద బ్రాహ్మణుడు ఆ నేతగాణ్ని మనసారా దీవించి వెళ్లిపోయాడు. నేతగాడు ఖాళీ చేతులతో ఇంటికి బయల్దేరబోయాడు. అంతలో అతనికి తన కుటుంబ పరిస్థితి గుర్తుకువచ్చింది. ఇంట్లోవారికి ముఖం చూపించలేక వీధుల్లో తిరుగుతూ ఉండిపోయాడు. తోటివారి దైన్యాన్ని గుర్తించి, తన పరిస్థితిని కూడా మర్చిపోయిన మహాదాత మరెవరో కాదు మహాత్ముడైన 'కబీరుదాసు'. దరిద్ర నారాయణ సేవ అంటే ఇదే! హిందీలో ఆయన రచించిన దోహాలు లోక ప్రసిద్ధి చెందాయి. 'సోదరా! ఇద్దరు జగదీశ్వరులు ఎక్కడినుంచి వచ్చారు? ఒక ఈశ్వరుడే 'రాముడు, రహీము' మొదలైన పేర్లు ధరించాడు'



ఆధ్యాత్మికం

# అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్ధతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు. చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు.

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు :

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు , గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

**- రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**- రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు**



రామగిరి(ది క్రైమ్ న్యూస్) జనవరి 21:- 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంబంధిత అధికారులతో మంగళవారం జీ.ఎం కార్యాలయము నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.జనవరి 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘు పతి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, సి.హెచ్.వెంకట రమణ, ఐఈ డీజీయం కె.చంద్రశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, బి.వి. సత్య నారాయణ, ఐలయ్య, కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-టు ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్ ఇఅండ్ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు




రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 21:- రామగుండం-శ్రీ ఏరియా లోని ఓసిపి-టు ఉపరితల గనిని మంగళవారం డైరెక్టర్ (ఇ అండ్ ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు సందర్శించారు. ముందుగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా యంత్రాల వినియోగంతో పాటు రూపొందించిన ఇతర ప్రణాళికలు, తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి రామగుండం-శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖరబాబు, ఎస్వోటుజిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

### వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి అనూష.

ముత్తారం.జనవరి.21.(ది క్రైమ్ న్యూస్) : మండలంలోని ముత్తారం,ఓడేడు గ్రామాలలో మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారి అనూష వరి పొలాలను సందర్శించారు.ప్రస్తుత పంట దశలైన వరి నారుమడి మరియు నాటువేసిన పొలంలో మోగి పురుగు ఆశించినట్టు గమనించి రైతులకు తగు సూచనలు అందించారు.నారు తీసే 7 రోజుల ముందు 2 గుంటల నారు మడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గులికలను చల్లి నీటిని ఆ మడిలోనే ఇంకెలా చేయాలని ముదురు నాటు నాటేటప్పుడు నారు కొనలను తుంచి నాటు వేసుకుంటే మోగి పురుగును అరికట్టవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో మనిషా,రైతులు పాల్గొన్నారు.

## సమస్య రహిత ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

### కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు.



కూకట్ పల్లి జనవరి 21 (ది క్రైమ్ న్యూస్) : మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శ డివిజన్ గా తీర్చేదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హోలిస్టిక్ ఆసుపత్రి వద్ద చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి, ట్రాఫిక్ అధికారులతో కలసి నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అన్ని శాఖల, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి తో పాటు తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలు ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని, శాశ్వత పరిష్కారం దిశగా పనులు జరుగుతున్నందున ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ మళ్లింపుల వద్ద నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని నార్నె శ్రీనివాసరావు కోరారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజి పడకూడదని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, పార్క్ వాకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ఎనిమిదవ వార్డు...

**ప్రజలకు అందుబాటులో పల్లె దవాఖాన**

**- గల్లీ సిసి, రోడ్లు డ్రైనేజీలు, ఇంటింటికి నీటి సరఫరా ..**





జమ్మికుంట జనవరి 21 (ది క్రైమ్ న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదో వార్డు ప్రగతి పథంలో దూసుకెళ్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు లో ఎటు చూసినా సిసి రోడ్లు డ్రైనేజీలు ఇంటింటికి నల్ల కలెక్షన్ తో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలకు అనువైన వార్డుగా జమ్మికుంట పట్టణంలోని ఎనిమిదవ వార్డు దర్శనమిస్తుంది. ప్రజలకు ఎలాంటి అనారోగ్యానికి గురైన కానీ పల్లె దవఖాన ఎనిమిదో వార్డులో మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తున్నారు. అలాగే ఉన్న సౌకర్యాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ప్రత్యేక చొరవ చూపించి కోటి 50 లక్షలతో వార్డు అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టి మళ్లీ తాగునీటి సౌకర్యం కోసం కోటి రూపాయలతో వాటర్ నిర్మాణం చేపట్టారు. జమ్మికుంటలో ఉన్న 30 వార్డులకు దీటుగా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని స్థానికులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ ను వివరణ కోరగా జమ్మికుంట మున్సిపాలిటీగా 2014 లో ఏర్పడినప్పటి నుండి కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎప్పటికప్పుడు స్థానిక అధికారుల సహకారంతో చర్చించి నా వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా ఇది 10 సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని వారు తెలిపారు. నాకు సహకరించిన అధికారులకు వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాడని రానున్న రోజుల్లో మా వార్డులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ప్రజలకు అనుకూలంగా ఉండే పనులను చేపడతామని తెలిపారు.

# చికిత్స పొందుతూ యువకుడి మృతి.



ముత్తారం.జనవరి.21.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల సాయికుమార్(24) పురుగుల మందు తాగి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సమ్మయ్య-కళావతి దంపతులకు ముగ్గురు సంతానం.ఇద్దరు కూతుళ్లకు వివాహలు జరుగగా కుమారుడు సాయికుమార్ డిగ్రీ పూర్తి చేసి ఆర్మీ,కానిస్టేబుల్ ఉద్యోగానికి ప్రయత్నాలు చేసి విఫలమయ్యాడు.దీంతో మనస్థాపానికి గురైన సాయికుమార్ ఈ నెల 16 న సాయంత్రం తమ వ్యవసాయ భూమిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గమనించిన కుటుంబసభ్యులు పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడినుండి కరీంనగర్,హైదరాబాద్ తరలించారు.అక్కడ పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపాడు.

## బొగ్గు ఉత్పత్తి ప్రమాణాలు పరిశీలించిన డైరెక్టర్.



యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్): సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసిపి.1 ప్రాజెక్టును మంగళవారం సంస్థ డైరెక్టర్ (ఈ%డ%ఎం) అండ్ ఆపరేషన్స్ డి. సత్యనారాయణ రావు సందర్శించారు. ప్రాజెక్టు వచ్చిన ఆయనను డివిజన్ జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర్ రావు, ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్ లు మొక్కను అందజేసి ఆహ్వానించి, శాలువతో సత్కరించారు. తదనంతరం డైరెక్టర్ ప్రాజెక్టు వ్యూ పాయింట్ కు వెళ్లి కొత్తగా ప్రారంభం కానున్న ప్రాజెక్టు.1 ఎక్స్ ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఇక ప్రాజెక్టు లోని ఉత్పత్తి స్థితి గతులను, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో చేపడుతున్న చర్యలు, యంత్రాల వినియోగం, వాటి పని తీరు, రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణ, నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలను, జాగ్రత్తలను సూచించారు. ఇక డైరెక్టర్ సందర్శనలో ఏరియా ఇంజనీర్ వైవి శేఖర్ బాబు, ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ భాస్కర్, డిజిఎం (ఈ%డ%ఎం) సిహెచ్‌పి కాశీ విశ్వేశ్వర రావు, ఇంచార్జీ మేనేజర్ పి. శ్రీనివాస రావు, సర్వే అధికారి యానాది శెట్టి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ సంఘం నేతలు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21 (ది క్రైమ్ న్యూస్):- ఇటీవల నూతనంగా నియమితులైన టియుడబ్ల్యూజే హెచ్-143 అర్బన్ కమిటీ నాయకులు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అర్బన్ కమిటీ నాయకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్, అర్బన్ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్ కుమార్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్యదర్శి బండ రాజ్ కుమార్, సభ్యులు ఆకుల నవీన్, సీనియర్ జర్నలిస్టులు గౌస్ పాషా, సత్యం పాల్గొన్నారు.

# వెదురు సాగుతో లక్ష రూపాయల ఆదాయం.

**- జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 21(ది క్రైమ్ న్యూస్):- వెదురు సాగు తో వెయ్యి ఉపయోగాలు మరియు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం ఉంటుందన్నారు. మార్కెట్ డిమాండ్ మారుతున్న అవసరాలకు అనుగుణంగా వెదురు బొంగుల సాగు రైతులకు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతుందని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. మంగళవారం జిల్లాలోని నరసింహులపేట మండలంలోని కౌసల్యదేవి పల్లి గ్రామంలో రైతుల వెదురు సాగును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ రోజు వారీ వస్తువుల ఉపయోగాలు, వ్యవసాయ పనిముట్లు, పందిరి సాగు కొరకు, పలు పరిశ్రమలు, రెస్టారెంట్లు నిర్మాణం ,నౌకాశ్రయం, విమాన రంగం, ఉపగ్రహ ప్రయోగలకు, విద్యుత్ ఉత్పత్తి, క్లాత్ ఇండస్ట్రీ, మొదలైన వాటి లో వెదురు ను ఉపయోగిస్తున్నారన్నారు. కనుక రైతులు పండ్ల తోటలు, ఆయిల్ పామ్ తోటలు, చెలకల చుట్టూ బౌండ్రి ప్లాంటేషన్ గా, బంజర భూములు లో ప్యూర్ ప్లాంటేషన్ (వెదురు తోటలు వలె) నాటడం వలన మంచి ఆదాయం పొందవచ్చునని ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా అన్ని రకాల వస్తువులుగా వెదురు బొంగులను ఉపయోగించవచ్చునన్నారు. పబ్లిక్ గార్డెన్స్, ప్రైవేటు గార్డెన్స్, మొదలైన ప్రదేశాల లో వెదురు ఆక్సిజన్ క్లబ్స్ ఏర్పాటు చేసుకోవడం వలన పర్యావరణహితమైనదని వెదురు సాగు కు ఎకరానికి 10 వేల రూపాయలు రాయితీ సౌకర్యం ఉందని. కనుక రైతులందరూ వెదురు సాగు ను చేపట్టి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ సందర్శనలో అధికారి వెంట రైతులు ఉన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి...

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్**



జమ్మికుంట జనవరి 21 (ది క్రైమ్ న్యూస్) : ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం 2025-26 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీకి పీడ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ పిలుపు నిచ్చారు. కళాశాలలో మంగళవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల 2025-26 దోస్త్ అడ్మిషన్ల కర్ర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్. రమేష్ మాట్లాడుతూ కళాశాలలో ఆధునిక కోర్సులు, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ గ్రంథాలయం ఉన్నాయన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్, జిమ్, టి ఎస్ కే సి, విశాలమైన క్రీడా మైదానం ఉన్నాయన్నారు. కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ గుర్తింపు ఉందన్నారు అలాగే కళాశాలలో అనుభవం కల అధ్యాపకులు ఉన్నారన్నారు. విద్యార్థులు కళాశాల వసతులను, ఉత్తమమైన అధ్యాపకుల భోధనను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఆయన కోరారు. ప్రతి ఎటా ఈ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు ఉస్మానియా, కాకతీయ, శాతావాహన వంటి విశ్వవిద్యాలయంలో పీజీ ఎంసీఏ, ఎంబీఏ, బీఈడీ లాంటి ఉన్నత కోర్సులకు ఎంపిక అవుతున్నారన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ తీసుకున్న విద్యార్థి, విద్యార్థినిలకు ప్రత్యేక హాస్టల్ విద్యార్థులు ఏ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు, కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్రఎం, %ణతీ. =%. రాహేంద్రం, డాక్టర్ శ్యామల, డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, డాక్టర్ ఉమాకిరణ్, రాజాకుమార్, శ్రీనివాస రెడ్డి, రవీందర్, డాక్టర్ రవి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం రుణమాఫీని అమలు చేసింది

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘ చైర్మన్ ,సభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లిని శాలువాతో సన్మానించి బొకెలు అందజేశారు. అనంతరం సంఘ సభ్యులైన కొండ్ర మధుసయ్య, ఎలుకపెల్లి ,కోమల్ల రమేష్ ఇటీవల మృతి చెందగా వారికి మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి రైతులనుద్దేశించి మాట్లాడుతూ.....రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తూ రైతులను ఆదుకోవడానికి రుణమాఫీని ప్రభుత్వం అమలు చేసిందన్నారు. దేవంపల్లిలో 177మంది రుణమాఫీతో లబ్ధిపొందిన రైతులు ఉండగా లక్ష లోపు రుణమాఫీ పొందిన వారు 18 మంది, లక్షన్నర లోపు రుణమాఫీ పొందిన వారు 74 మంది, రెండు లక్షల రుణమాఫీ పొందిన వారు 85 మంది ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం అమలు చేయనున్న నాలుగు పథకాల్లో రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన సహకార వ్యవస్థను పటిష్టపర్చేందుకు సహకార సంఘాల భవనాలు, గోదాముల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. శంకుస్థాపన చేసిన ఆరు నెలల వ్యవధిలో సంఘ భవనాలను నిర్మించి ప్రారంభోత్సవాలు చేసుకోవడం ముదావహమని పేర్కొంటూ సంఘ చైర్మన్, డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. దేవంపల్లి సహకార సంఘం పరిధిలోని పచ్చునూరు గ్రామంలో కూడా గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనిరెడ్డి లత- ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీందర్రావు, నాయకులు తాళ్లపల్లి సంపత్ కుమార్, కనుకం అశోక్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేశ్, ఇర్ఫాన్, వరహాల చారి, దాసరి శ్రీనివాస్ యాదవ్, బేకుమల్ల అంజయ్య, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, సహదేవ్, ఆంజనేయులు, ప్రేమ్, శ్యామ్, నరేశ్, రాకేశ్ సొసైటీ పరిధిలోని దేవంపల్లి, లలితాపూర్, పచ్చునూర్ గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# గ్రామ సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21(ది క్రైమ్ న్యూస్):- ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా మంగళవారం జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు మహబూబాబాద్ మండలం సండ్రాల్లగూడెం, బలరాం తండ గ్రామ పంచాయతీలలో జరిగే ప్రజాపాలన గ్రామసభలలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో విడుదల చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల బృందాలు ప్రజల నుండి సేకరించి తాత్కాలిక సమాచారం చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన వారు మండల కేంద్రాల్లో కలెక్టరేట్లో కానీ తమ పేర్ల నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరు గౌతం**





శామీర్ పేట, జనవరి 21 (ది క్రైమ్ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలలో, వార్డు సభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. మంగళవారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పర్ పల్లి 2వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడకుండా ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామసభలలో, వార్డు సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టరు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టరు స్పష్టం చేసారు. అనంతరం శామీర్ పేట మండలంలోని బొమ్మరాశిపేటలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టరు పాల్గొన్నారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించాలని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ, వార్డు సభలలో అధికారుల దృష్టికి తీసుకురావాలసిందిగా సూచించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టరు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దారు యాదగిరి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ మమత బాయి, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి...

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.**

**- అదనపు కలెక్టర్ కు వినతి సమర్పించిన న్యూడెమోక్రసీ నాయకులు..**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21(ది క్రైమ్ న్యూస్):- 58 జీవోలో సర్వే చేసిన పేదల ఇండ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఇంటి నెంబర్లను కేటాయించాలని కరెంటు సౌకర్యం కల్పించాలని రోడ్లు డ్రైనేజీ స్కూలు తదితర మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా అనంతరం పై డిమాండ్లతో కూడిన వినతి పత్రం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ధర్నాకు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ బట్టు చైతన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ప్రతి పేదవాడికి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి పట్టాలు ఇస్తామని 58 జీవోను తీసుకురావడం జరిగింది. 58 జీవోలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడు అప్లై చేసుకోగా నాటి ప్రభుత్వం 58 జీవో కింద పేదల ఇండ్ల సర్వేలు నిర్వహించింది కోడ్ అసెంబ్లీ ఎన్నికల కోడ్ ముందుగా కొంత మందికి అనగా 30 శాతం మందికి పట్టాలను అందించింది. మిగతా వారికి పట్టాలు నేటికీ అందకపోవడంతో వారికి ఇంటి నెంబర్లు కేటాయించ బడలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ఫలాలు పేదవారికి అందడం లేదు. కాలనీలలో కరెంటు సౌకర్యము మంచినీటి సౌకర్యము , రోడ్లు సైడ్ కాలువలు సౌకర్యం పిల్లల స్కూలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇస్తే మేము ఇంటి నెంబర్లు కేటాయిస్తామని మున్సిపాలిటీ అధికారులు చెప్పడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వము వచ్చి సంవత్సర కాలం అవుతున్న పేదలు నివాసం ఉంటున్న ఇండ్లకు పట్టాలు ఇస్తామని హామీ చెప్పిన ఇప్పటికీ అమలు కావడం లేదు ఇప్పటికైనా కలెక్టర్ లాగిన్ లో ఉన్న పేదల పట్టాలను వెంటనే పేద ప్రజలకు అందించాలని వారు డిమాండ్ చేశారు ఇవ్వని ఎడల ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో పార్టీ డివిజన్,సబ్ డివిజన్ నాయకులు సామ పాపయ్య కుక్కమూడి యాకయ్య సామ రజిత గుండెల కృష్ణ శివారపు శారద కుక్కమూడి అనిత కల్పన మునిత సోమయ్య మాలోత్ శ్రీను ముత్తయ్య కళ్యాణి వేణు తదితరులతోపాటు 200 మంది పేదలు పాల్గొన్నారు

# నిజమైన అర్హులు ఎంతమంది ఉన్నా అందరికీ ఇండ్లు మంజూరౌతాయి

**మానకొండూర్ తహశీల్దార్ బి.రాజేశ్వరీ**



మానకొండూర్(ది క్రైమ్ న్యూస్) : కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వెంకట్రావుపల్లి,గట్టుదుద్దెనపల్లి, అన్నారం,వెగురుపల్లి,లింగాపూర్,కెల్లేడు,ముద్దికుంట, దేవంపల్లి గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలను ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల ఆవరణలో అధికారులు నిర్వహించారు. ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం మండల తహశీల్దార్ బి.రాజేశ్వరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... పేద ప్రజలకు అన్యాయం జరగకూడదనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు నిజమైన అర్హులను గుర్తించడం కోసం గ్రామసభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నల్లజాతీయ వితంతువులకు, పారిశుద్ధ్య కార్మికులు, వికలాంగులకు, ట్రాన్స్ జెండర్ లు,భూమి లేని నిరుపేదలకు పథకాలు వర్తిస్తాయని,స్థలం ఉన్నవారికి ఒక జాబితా,స్థలం లేనివారికి ఒక జాబితా ఉంటుందని, గ్రామ సభలో దరఖాస్తు చేసినా జాబితాలో పేరు లేని వాళ్ళు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గ్రామాల్లో అధికారులు అందుబాటులో లేకపోతే మండలకేంద్రంలోని అధికారులకు ఇవ్వవచ్చని పూర్తి వివరాలు సేకరించిన తరువాత ఎంతమంది అర్హులున్నా అందరికీ ఇండ్లను మంజూరు చేస్తారని, కార్యక్రమం నాలుగు రోజుల తరువాత ముగిసేది కాదని, నిరంతరం కొనసాగుతుందని, గ్రామపంచాయతీలలో, మండల కార్యాలయాలలో, కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు తీసుకుంటారని ప్రజలకు తెలిపారు. దరఖాస్తు దారులు ఆందోళన చెందవద్దని దరఖాస్తులో ఇచ్చిన ఆధార్ తో పూర్తి వివరాల ప్రకారం ప్రభుత్వ పథకాలకు అర్హులుగా నిర్ణయించడం జరుగుతుందన్నారు. తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుండే వచ్చానని యువత వేరే వ్యసనాల బారిన పడవద్దని ఉన్నతంగా చదివి మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను భాగా చూసుకోవాలని సూచించారు. వెంకట్రావుపల్లిలో కార్యక్రమం ఎటువంటి గొడవ లేకుండా జరిగినందుకు తహశీల్దార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో వి.వరలక్ష్మీ,ఎంపీఓ.కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బంది,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడల పట్ల యువతి యువకులను ప్రోత్సహిస్తున్న శేరీ సతీష్ రెడ్డి అభినందనీయుడు: సింగిరెడ్డి హరివర్ధన్.



కూకట్ పల్లి జనవరి 21 (ది క్రైమ్ న్యూస్) : కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సి.ఎం వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ నీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. క్రీడల పట్ల యువతి యువకులను ప్రోత్సహిస్తున్న శేరి సతీష్ రెడ్డి ని సింగిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ సాంప్రదాయాలకు విరుద్ధంగా అధికారుల తీరు.

**గర్భాలయం మూసి ప్రైవేట్ సాంగ్ షూటింగ్..**

**భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు..**

**అధికారుల తీరుతో గ్రామస్తులు భక్తులు తీవ్ర ఆగ్రహం.**



కాళేశ్వరం జనవరి 20 (ది క్రైమ్ న్యూస్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో దేవదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారు. సోమవారం గర్భగుడి తలుపులు మూసి ప్రైవేట్ సాంగ్ షూటింగ్ నిర్వహించడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఆలయ సంప్రదాయాలను తుంగలో తొక్కి ఎలాంటి అనుమతులు లేకుండా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఒకే పానవట్టంపై రెండు శివలింగాలు దర్శనమిస్తాయి. ఒకటి కాళేశ్వర శివలింగం కాగా మరొకటి యముడు శివలింగం రూపంలో ఉంటుంది. ప్రైవేటు పాట చిత్రీకరణ కోసం దాదాపు పది నుంచి పదిహేను నిమిషాల పాటు ఆలయ తలుపులు మూసి పాట చిత్రీకరించారు. అలాగే గర్భగుడి ఆలయం వెలుపల మరికొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. ఎంతో పావర్యం విశ్వాసం కలిగిన ఈ ఆలయంలో ఎలాంటి ఫోటోలు వీడియోలు చిత్రీకరించవద్దని ఆలయ అధికారులే పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డులు ఏర్పాట్లు చేశారు. అవి కేవలం సామాన్య భక్తులకే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గర్భాలయంలో సినిమాలో చిత్రీకరించినప్పుడు దేవదాయ శాఖ ఉన్నత అధికారుల అనుమతులు తీసుకోవలసి ఉండగా ఇక్కడి అధికారులు కొందరి మన్ననలు పొందడానికి వారికి ఇష్టం వచ్చినట్లు మౌఖిక అనుమతులు ఇస్తూ ఇలాంటి నిబంధనలు పాటించడం లేదని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులు దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజాపాలన ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



ధర్మపురి,జనవరి21, (ది క్రైమ్ న్యూస్) : ఉత్తమ్ కుమార్ రెడ్డి రాకతో ప్రజాపాలన ఏర్పాట్లను ధర్మపురి మండలం జైన గ్రామంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ప్రజాపాలనలో భాగంగా బుధవారం రోజున ధర్మపురి మండలం జైన గ్రామంలో నిర్వహించే గ్రామ సభలో పాల్గొనడానికి విచ్చేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మీటింగ్ కి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మరియు అధికారులు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ పర్యవేక్షణ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లోకేశ్ వ్యవహారంపై నోరు మెదపవద్దు

**పార్టీ శ్రేణులకు జనసేన హుకూం**

అమరావతి : ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని పలువురు టీడీపీ నేతలు కోరుతున్న నేపథ్యంలో ఈ అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజులుగా టీడీపీ, జనసేన నేతలు ఎవరికి తోచిన విధంగా వారు స్పందిస్తున్నారు. ఈక్రమంలో జనసేన పార్టీ అధిష్ఠానం మంగళవారం స్పందించింది. ఇకపై ఈ వ్యవహారంలో పార్టీకి చెందిన నేతలెవరూ బాహాటంగా స్పందించవద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టొద్దని జనసేన కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇదే అంశంపై తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం కూడా సోమవారం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. లోకేశ్ డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఎవరూ మీడియా వద్ద బహిరంగ ప్రకటనలు చేయవద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని స్పష్టం చేసింది. వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని పేర్కొంది.

## కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానము ఈవో సిబ్బందిని సస్పెండ్ చేయాలి.

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్.**



కాళేశ్వరం జనవరి 21 ( ది క్రైమ్ న్యూస్) : భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ సోమవారం రోజున కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం గర్భగుడిలో ఒక ప్రైవేట్ సాంగ్స్ చిత్రీకరించడం జరిగింది దీనిపై ఆలయ ఈఓ సిబ్బందిపై తక్షణమే సస్పెండ్ చేయాలని మరియు సాంగు చిత్రీకరించినటువంటి వాళ్లపై హిందూ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని సాంగును నిషేధించాలని డిమాండ్ చేశారు. గర్భగుడిలో తలుపులు ముగించి భక్తులకు లోనికి పోకుండా అసౌకర్యాలకు గురి చేశారు భక్తులను బయటకు పంపించి చిత్రీకరించడం జరిగింది. గుడి ప్రాంగణంలో భక్తుల మొబైల్ ఫోన్స్ ఇతర వస్తువులను గుడిలోపు పోనీయకుండా బోర్డు పెట్టడం,అయినప్పటికీ గుడి తలుపులు మూసి చిత్రీకరించడం జరిగింది. ఆలయ ఈవో సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే కలిసి వచ్చే అన్ని ప్రజాసంఘా లు, హిందూ సంఘాల తోటి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పీక కిరణ్ అన్నారు.

## గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

**నాలుగు పథకాల కోసం అర్హుల గుర్తింపు**
**అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ**
**గ్రామసభల్లో జాబితా ప్రదర్శన**
**24 దాకా నిర్వహణ**
**26న పథకాల ప్రారంభం**



రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 21:- నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. రామగిరి మండలంలోని బుధవారం పేట, రాజాపూర్, పన్నూరు రత్నాపూర్, సుందిళ్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం గ్రామసభలు నిర్వహించామని తెలిపారు. అలాగే మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నామని అన్నారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ-సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధంచేయనున్నారు.సాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద రూ.12వేలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి. ప్రజాపాలన, కులగణన సర్వేతోపాటు 2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులకోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకువెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టనున్నారు. ఇదిలాఉండగా.. సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామసభ లో రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ డీసీఎస్వో, సుందిల్ల గ్రామసభ లో రామగిరి ఎంపీడీవో శైలజా రాణి,జల్లారం గ్రామసభ లో రామగిరి తహసీల్దార్ రామచంద్ర రావు,బుధవారం పేట్ గ్రామ సభ లో ఎంపీవో ఉమేష్,ఇంకా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ లు, పంచాయతీ కార్యదర్శులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జూరాల డ్యామ్ నుంచి నీరు లీకేజీ

మహబూబ్‌నగర్ : ఓ వైపు కృష్ణా నదిలో నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్.. మరో వైపు ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంతో వృధాగా కృష్ణమ్మ దిగువకు పోతున్నది. తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. అయితే పాలకుల నిర్లక్ష్యం ప్రాజెక్టును వెంటాడుతున్నది. క్రస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది.

# రుణమాఫీ కై రగడ

- రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేయని కేడీసీసీ బ్యాంక్
- ఒక్కో రైతు పేరుపై రెండు ఖాతాలు
- బ్యాంకు అధికారుల తప్పిదంతో నష్టపోయిన రైతన్నలు
- బంధీ అయినా 54 మంది రైతులకు సంబంధించిన 50 లక్షల 12 వేల రూపాయలు..
- బ్యాంకు అధికారులపై పోలీసులకు బాధిత రైతుల ఫిర్యాదు
-రైతులకు మద్దతుగా బిజెపి, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు





రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 21:-మంథని నియోజకవర్గంలోని రామగిరి మండల పరిధిలోని సెంటినరీ కాలనీ కే డి సి సి బ్యాంక్ మేనేజర్ నిర్వాకంతో రైతులు రుణమాఫీ కి ఎంపికైన, నిధులు జమ కావడంలో ఏర్పడిన జాప్యంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం బాధిత రైతులు 54 మంది రుణమాఫీ కొరకు బ్యాంకు ను ముట్టడించి, ధర్నా నిర్వహించారు. 54 మంది రైతులకు సంబంధించిన 50 లక్షల 12 వేల రూపాయలను జమ కాకుండా బ్యాంకు మేనేజర్ చేసిన తప్పిదాన్ని, బ్యాంకు అధికారులు గత 7 నేలలుగా కాలయాపన చేస్తూ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి రుణమాఫీకి ఎంపికైన రైతులకు సంబంధించిన ఖాతా వివరాలను అందించి, రుణమాఫీ నిధులు ప్రభుత్వం విడుదల చేసే సమయంలో అప్పటి బ్యాంకు మేనేజర్ రామకృష్ణ రైతులకు ఎవరికి తెలియకుండా ఆ ఖాతా లను రద్దుపరిచి, నూతన ఖాతాలను తెరవడంతో నిధులు వెనక్కి వెళ్ళాయన్నారు. మొదటి విడుత నుండి నేటి వరకు నిధులు జామ కాకపోవడంతో పెట్టుబడికి బయట అధిక శాతం వడ్డీతో అప్పు తెచ్చుకొని సాగు చేస్తున్నట్లు వాళ్ళు వాపోయారు. విషయం తెలుసునా రామగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సమస్య పై చర్యలు తీసుకుంటామని తెలియజేయగా శాంతించిన రైతులు సంబంధిత బ్యాంకు అధికారులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు మద్దతుగా మాజీ రామగిరి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్, రామగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తొట్ల రాజు, మంథని నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంఛార్జి జనగామ రవికుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం, బాధిత రైతులు పాల్గొనడం జరిగింది.

## సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్**




రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 21:- మంథని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను మంగళవారం రోజున ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరగనున్నాయి. మొదటిరోజు బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని మహాసభలకు సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బృందాకార, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. ఈ రాష్ట్రానికి ఈ మహాసభలు దశ దిశ నిర్దేశం చేయనున్నాయని అని అన్నారు.రాష్ట్రంలో కార్మికులు, కష్టజీవులు, రైతులు, విద్యార్థులు, యువకులు, ఇంకా అన్ని రంగాల ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. మంథని నియోజకవర్గము నుండి అధిక మొత్తంలో ప్రజలు తరలి వెళ్లాలని అందరూ మహాసభలకు హార్దిక ఆర్థిక సహాయం అందించి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్,గోరెంకల సురేష్, ఇరుగురాళ్ల ప్రసాద్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా....

**పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



కరీంనగర్ టౌన్, జనవరి21(ది క్రైమ్ న్యూస్) పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు కమలాపూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో ధనవంతుగా పోరాటం చేస్తానని అన్నారు ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కట్టబద్రుల సమస్యలు తెలిసిన వాడిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. విద్యావంతులు మేధావులకు వేదికగా శాసన మండలి మార్చాలని లక్ష్యంతో ముందుకొస్తున్నానని నన్ను గెలిపిస్తే నాదైన శైలిలో మార్పు చేసి చూపెడతానని అన్నారు. గతంలో గెలిచిన ఏ అభ్యర్థి నిరుద్యోగులకు న్యాయం చేయలేదని తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ పీజీ ప్రైవేట్ కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభించిందని కచ్చితంగా గెలుస్తున్నానని మరోవైపు ట్రస్మా బలపరిచిన వ్యక్తిగా ప్రైవేట్ స్కూల్లో సమస్యలు తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి జోన్ జనరల్ సెక్రటరీ తుముల దేవేందర్ ,కమలాపూర్ ట్రస్మా అధ్యక్షులు కాసూరి రామ్మూర్తి,ట్రస్మా అధ్యక్షులు ప్రేమ్ చందర్, ట్రస్మా సభ్యులు చల్లూరి ప్రభాకర్, భాస్కర్, రమేష్ ,మధుబాబు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హామీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు.

## వెగురుపల్లిలో గరం గరంగా మారిన గ్రామసభ



మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం అధికారులు నిర్వహించిన గ్రామసభలో గందరగోళం నెలకొంది. గతంలో సంక్షేమ పథకాలకు చేసుకున్న దరఖాస్తులను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు.ఈ క్రమంలో గ్రామస్తులు ఆగ్రహానికిలోనై జాబితాలో భూమి లేని వాళ్ళు ఎవరున్నారో మాకు చూపెట్టాలని ఆగ్రహం చెందుతూ భూస్వాములు ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆ జాబితాలో వారి పేర్లు ఉన్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొంది. దీంతో అనర్హుల పేర్లు జాబితాలో ఉంటే వారి పేర్లను తొలగిస్తామని ఉప తాసిల్దార్ సమ్మయ్య వారించినప్పటికీ గ్రామస్తులు ఆవేశానికి లోనై టేబుల్లను కింద పడవేయడంతో అధికారులకు గ్రామస్తులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు రంగంలోకి పరిస్థితిని చెక్క దిద్దేందుకు ప్రయత్నించగా కొంతమంది ప్రజలు ప్రజాపాలనపై అసహనం వ్యక్తం చేస్తూ గ్రామసభ నుండి వెళ్ళిపోయారు.కార్యక్రమంలో ఎంపీడీవో వి.వరలక్ష్మి,ఉప తహశీల్దార్ సమ్మయ్య,ఎంపివో గ్రామ పంచాయతీ కార్యదర్శి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ వివాదం

**ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

హైదరాబాద్ : నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

## ప్రజావాణికి మొత్తం 5736 దరఖాస్తులు రాక

హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే..!



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ తప్పనిసరి. అయితే ఆ బ్రేక్‌ఫాస్ట్ ఆరోగ్యకరమైనది అయితే మరింత మంచిది. పౌష్టికాహారం దీర్ఘకాలం శక్తిని అందిస్తుంది. గంటల తరబడి మిమ్మల్ని పూర్తి శక్తితో ఉంచుతుంది. మంచి ఆహారం సాధారణంగా ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మపోషకాలను కలిగి ఉంటుంది. అందుకే ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే ఆహారం, పానీయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు మీ కడుపు, ప్రేగు, మొత్తం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే.. ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారం తినాలో కొన్ని విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, మరియు యాంటీఆక్సిడెంట్లు అవసరమైనంత మేర ఉన్న అరటిపండ్లు మంచి బ్రేక్‌ఫాస్ట్‌గా చెప్పవచ్చు. ఉదయాన్నే రెండు అరటిపండ్లు తినడం వల్ల మీ రోజును అదనపు శక్తితో ప్రారంభించవచ్చు. బ్లడ్ షుగర్ తక్కువగా ఉన్నప్పుడు అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు ఎనర్జీ బూస్టర్‌గా పనిచేస్తాయి. అదనంగా, అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. సెరోటోనిన్ మనల్ని రిలాక్స్‌గా, సంతోషంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి అల్పాహారానికి ముందు అరటిపండు తింటే మంచిదంటున్నారు నిపుణులు. ఖర్జూరం మీ రోజువారీ ఆహారంలో ఆరోగ్యకరమైన స్వీటుగా చెప్పవచ్చు. సరైన ఆరోగ్యాన్ని పొందడంలో సహాయపడే అన్ని రకాల పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఖర్జూరాలలో కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, సోడియం మొదలైన ఖనిజాలు, విటమిన్లు, దీ1, దీ2, సమృద్ధిగా ఉంటాయి. మీ రోజువారీ ఆహారంలో ఖర్జూరాలను చేర్చుకోవడం వల్ల ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ను నివారించవచ్చు. కొరోనరీ హార్ట్ డిసీజ్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ ఎ, బి,సి, ఇ, కె, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, జింక్, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు ఆపిల్స్‌లో పుష్కలంగా లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే ఎక్కువ లాభాలు పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందులో ఉండే విటమిన్ ని శరీరం త్వరగా గ్రహిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. అధిక రక్తపోటుతో బాధ పడే వారు ఖాళీ కడుపుతో ఆపిల్ తింటే చాలా మేలని అంటున్నారు. గుండె జబ్బులు వచ్చే రిస్క్ సైతం తగ్గుతుంది. అంతేకాదు, ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే మలబద్ధకం సమస్య దూరం అవుతుంది. శరీరంలో వాపులు తగ్గుతాయి. మెదడు చురుగ్గా పని చేస్తుంది. శరీరం రోజంతా యాక్టివ్‌గానూ ఉంటుంది. బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును సలాడ్ రూపంలోనూ, పచ్చిగా కూడా తినవచ్చు. లేదంటే ప్రోటీన్ షేక్స్‌లో యాడ్ చేసుకున్న సరే. మీరు కాఫీకి ప్రత్యామ్నాయంగా బాదం పాలను కూడా తాగవచ్చు. విటమిన్, ప్రోటీన్, ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్, మాంగనీస్, ఫైబర్‌తో నిండిన బాదం మీకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



అవుతుంది. కానీ వాటిని రాత్రంతా నానబెట్టిన తర్వాత తినటం మంచిది. గుడ్లు సహజంగా లభించే ఇతర ఆహారాల కంటే ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఉదయాన్నే గుడ్లు తినటం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. కాబట్టి బరువు తగ్గేందుకు ఇదొక గుడ్ ఆప్షన్. గుడ్లలో ఐరన్, విటమిన్ డి, పొటాషియం, జింక్ ఉంటాయి. ఇవి మీ శక్తి స్థాయిలను పెంచుతాయి. ముఖ్య విషయం ఏంటంటే.. వీటిని మీరు ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే.

# ఆరోగ్యమే కాదు అందానికీ బొప్పాయి భేష్ అంటున్న నిపుణులు



సాధారణంగా ప్రకృతి ప్రసాదించే అన్ని పండ్లూ ఆరోగ్యానికి మంచివే. రోజుకి ఒక్క యాపిల్ పండు తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లే పనుండదు అంటారు. ఒక్క యాపిల్ మాత్రమే కాదు. ప్రకృతిలో లభించే పళ్లలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. అవి మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకు కూడా మంచి ఆరోగ్యాన్నిస్తాయి. బొప్పాయితో ఆరోగ్యం మాత్రమే కాదండోయ్.. అందానికి కూడా బొప్పాయి నెంబర్ 1 గా పనిచేస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుతం మనం బొప్పాయి వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలగురించి తెలుసుకుందాం. బాగా పండిన బొప్పాయి చర్మం, జుట్టు, రోగనిరోధక వ్యవస్థ మొత్తానికి మేలు చేస్తుంది. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సాయపడుతుంది. అలాగే కొన్ని సాధారణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. బొప్పాయి పండులో మీ చర్మాన్ని కాంతివంతంగా మార్చే శక్తి ఉంది. అందుకే బొప్పాయి పండును ఫేస్ వాష్, ఫేస్ క్రీమ్, ఫేస్ ప్యాక్, బాడీ లోషన్ వంటి చర్మ సంబంధిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. విటమిన్లు, ఖనిజాలు, ఎంజైమ్‌లు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. బొప్పాయి మన శరీరంలోని అన్ని అవయవాలకు జీవితంలోని అన్ని దశలలో ప్రయోజనకరంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు పేర్కొన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. 2013లో చేసిన ఓ అధ్యయనం ప్రకారం, విటమిన్ ఎ, బి, సి అధికంగా ఉండే బొప్పాయి మనిషి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి ప్రోటీయోలైటిక్ ఎంజైమ్‌లను, పపైన్, చైమోపాపైన్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి కడుపులో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పపైన్ ఎంజైమ్‌లో ప్రొటీన్ కరిగిపోయే గుణాలు ఉన్నాయి, ఇవి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. డెడ్ స్కిన్ సెల్స్ ను బొప్పాయి క్లియర్ చేస్తుంది. బొప్పాయిలో లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖం ముడుతలను తగ్గించడంలో సహాయపడతాయి. 2017 అధ్యయనం ప్రకారం, బొప్పాయిలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మం మృదువుగా, కాంతివంతంగా, యవ్వనంగా ఉంచడంలో ఉపయోగపడతాయి. బొప్పాయి.. చర్మంపై కాలిన గాయాలు ఇతర చర్మ వ్యాధులకు సహజ నివారణిగా పనిచేస్తుంది. బొప్పాయి చర్మానికి మంచి మాయిశ్చరైజర్ కూడా. పొడిబారిన చర్మానికి తిరిగి సహజ తేమను తిరిగి తేవడంలో సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జును మీ చర్మంపై క్రమం తప్పకుండా పూయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. దాని సహజ కాంతిని తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జు మీ ముఖానికి సహజ బ్లీచ్‌లాగా పనిచేస్తుంది. బొప్పాయి మీ చర్మపు టాన్ వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని పాపైన్ ఎంజైమ్ మొటిమల మచ్చలు లేదా నల్లబడిన మోచేతులు, మోకాళ్ల వంటి ముదురు చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

## స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!





నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హెూం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

## కొత్త బెల్లం కంటే పాత బెల్లం వెయ్యిరెట్లు మంచిదట.. మీరూ తినండి ఎన్ని లాభాలో!

తాజా బెల్లం తినడం చాలా మందికి ఇష్టం. అయితే కొత్త బెల్లం కంటే పాత బెల్లం ఎక్కువ మేలు చేస్తుందని మీకు తెలుసా..? అవును.. ఆశ్చర్యంగా అనిపించినా ఇది పోషకాహార నిపుణులు చెబుతున్న మాట. నేటి నుంచి వంటగదిలో కొత్త బెల్లానికి బదులు పాత బెల్లాన్ని వాడటం ప్రారంభించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 1 నుండి 2 సంవత్సరాల కాలంపాటు నిల్వ చేసిన బెల్లం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సుదీర్ఘ కాలంలో బెల్లంలోని యాంటీ ఆక్సిడెంట్, పోషక విలువలు పెరుగుతాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి 1 నుంచి 2 సంవత్సరాలలోపు పాత బెల్లం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని మొలాసిస్‌ను వివిధ పోషకాలను అందిస్తుంది. పాత బెల్లం దుకాణాల్లో దొరుకుతుంది. కానీ దీని ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. బెల్లం అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు బెల్లంలో పుష్కలంగా ఉంటాయి. బెల్లం మన జీర్ణక్రియను అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. బెల్లంలో అనేక రకాల ఎంజైమ్‌లు, ఫైబర్‌లు ఉంటాయి. ఇవి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. బెల్లం ఎముకల ఆరోగ్యానికి కావల్సిన ముఖ్యమైన కాల్షియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.



# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు- 1కట్ట, మిరియాల పొడి - 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్నీ పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

# గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్‌లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్దతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ద వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# రైల్వే శాఖ షాకింగ్ నిర్ణయం..

## రూ. 30వేల కోట్ల వందేభారత్ రైళ్ల టెండర్ రద్దు..



దేశంలో ప్రముఖ రవాణా సాధనమైన రైల్వే ను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానిలో భాగంగా నూతనంగా వందేభారత్ రైళ్లను నడుపుతోంది. వీటిని మరింత గా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా వంద వందే భారత్ రైళ్ల తయారీకి ఆల్‌స్టోమ్ ఇండియా కంపెనీతో గతంలో ఒప్పదం కుదుర్చుకుంది. కానీ ఈ 30 వేల కోట్ల టెండర్ ను ఇటీవల భారతీయ రైల్వే రద్దు చేసుకుంది. ఈ నిర్ణయం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్.. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్ గా నిలిచింది. ఈ కంపెనీ ఒక్కో రైలు తయారీకి రూ.150.9 కోట్ల బిడ్ వేసింది. అయితే ఈ ధర ఎక్కువగా ఉందని రూ.140 కోట్లకు తగ్గించుకోవాలని రైల్వే కోరింది. కానీ రూ.145 కోట్లకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ధర ఎక్కువగా ఉండడంతో రైల్వే ఈ రూ. 30 వేల కోట్ల టెండర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వంద వందే భారత్ అల్యూమినియం బాడీ రైళ్ల తయారీతో పాటు నిర్వహణ కోసం ఈ టెండర్ ను వేశారు. రద్దు విషయం నిజమే.. భారతీయ రైల్వే టెండర్ ను రద్దు చేసుకున్న విషయాన్ని ఆల్‌స్టోమ్ ఎండీ ఒలివియర్ లోయిసన్ ధ్రువీకరించారు. ఆర్డర్‌ను రద్దు చేసినప్పటికీ భవిష్యత్తులో అవసరమైతే మద్దతు ఇవ్వడానికి తమ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఒక్కో రైలుకు ఈ కంపెనీ వేసిన రూ.150.9 కోట్ల ధర ఎక్కువగా ఉందని రైల్వే టెండర్ ప్యానెల్ గుర్తించింది. దాన్ని రూ. 140 కోట్లకు పరిమితం చేయాలని కోరింది. అయితే ఒక్కో రైలు సెట్‌కు రూ.145 కోట్లతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆల్ స్టోమ్ భావించింది. రైల్వే తెరిచిన రూ. 30వేల కోట్ల టెండర్‌కు వీరిదే అత్యల్ప బిడ్. మరో బిడ్ అయిన స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ. 170 కోట్ల బిడ్ వేసింది. గతంలో ఇలా.. గతంలో 200 వందే భారత్ స్లీపర్ ట్రైన్ సెట్‌ల తయారీకి ఒక రేక్‌కు రూ. 120 చొప్పున గతంలో కాంట్రాక్ట్ మంజూరు చేసినట్లు రైల్వే అధికారి తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిడ్ లో ఈ ధర ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి టెండర్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం కొన్ని నిబంధనలను సవరించనున్నారు. గతంలో మాదిరిగా కేవలం రెండు కంపెనీలే కాకుండా ఈసారి ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటారని సమాచారం. అర్హతలు.. టెండర్ కు వచ్చే కంపెనీలకు కొన్ని అర్హతలు ఉండాలి. అవి ఏడాదికి కనీసం ఐదు రైలుసెట్లను తయారు చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి. ఇందుకోసం వాటికి పరిశోధన మరియు అభివృద్ధి సౌకర్యం అవసరం. రైల్వే క్యాంట్రాక్ట్ ప్రకారం.. ఏడు సంవత్సరాలలోపు వంద రైలు సెట్టు డెలివరీ చేయాలి. గెలిచిన బిడ్డర్ డెలివరీ తర్వాత రూ.13 వేల కోట్లు అందుకుంటారు. ఆ తర్వాత 35 ఏళ్ల పాటు నిర్వహణ కోసం అదనపు రూ.17 వేల కోట్లు అందిస్తారు. హర్యానాలోని సోనేపట్ లో ఈ రైళ్లను తయారు చేయాలి.

# ఆ బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న వారికి షాక్!



మరింత భారం కానున్న ఈఎంఐ.. పూర్తి వివరాలు.. మన దేశంలో వివిధ రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. బ్యాంకులు ఈ మేరకు తమ రేట్లను సవరించాయి. దేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాక్, కెనరా బ్యాంక్ వంటివి ఇప్పటికే తమ బ్యాంకుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్ఆర్)ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఆగస్టు 12 నుంచి ఈ సవరించిన రేట్లు అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)తో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఎంసీఎల్ఆర్ ను పెంచాయి. ఈ క్రమంలో రుణ గ్రహీతలపై భారం ఎలా ఉంటుంది? ఏ బ్యాంకు ఎంత మేర ఎంసీఎల్ఆర్‌ను పెంచింది? తెలుసుకుందాం రండి.. కారణం ఇదే.. ఆగస్టు 8న జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో రెపో రేటును 6.50 శాతం వద్ద కొనసాగించింది. దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) , కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్లు ఎంసీఎల్ఆర్ ను పెంచుతున్నట్లు గత శుక్రవారం ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఆగస్టు 12 నుంచి అమలులోకి వచ్చేటటువంటి నిర్దిష్ట అవధులపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ పెంచాలని బీఓబీ నిర్ణయించింది. ఈ పెరుగుదల తర్వాత ఎంసీఎల్ఆర్ రేటు ఆరునెలలకు 8.75 శాతం, ఒక సంవత్సరానికి 8.95 శాతం ఉంటుంది. కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ ను ఆగస్టు 12 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది. ఈ పెరుగుదల తరువాత.. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.80, ఒక సంవత్సరానికి 9 శాతం అవుతుంది. యూకో బ్యాంక్.. దీనిలో కొత్త రేట్లు ఆగస్టు 10 నుంచి అమలులోకి వచ్చాయి. నిర్దిష్ట కాలపరిమితిపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ ను పెంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సవరించిన ఆరు నెలల, ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ వరుసగా 8.80 శాతం, 8.95 శాతంగా ఉంది. ఫ్లోటింగ్ రేట్ ఉన్న వారికి.. ఇప్పటికే రుణాలు కలిగి ఉన్న వారిపై ఈ చర్య కారణంగా ఈఎంఐ భారం పెరగనుంది. అయితే ఫిక్స్ డ్ వడ్డీ ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఫ్లోటింగ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ పై లోన్ తీసుకున్న వారిపై ఈ భారం పడనుంది. ఈ బ్యాంకులు ఇప్పటికే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలోనే ఎంసీఎల్ఆర్ రేటును 5-10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిలో ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.85 శాతం వద్ద ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.90 శాతంగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ ని ఆగస్టు 1 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.95 శాతానికి పెంచింది. ఇండియన్ బ్యాంక్ తన ఓవర్‌నైట్ తో పాటు ఒక నెల ఎంసీఎల్ఆర్ ని ఒక్కొక్కటి 5 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 8.20 శాతం, 8.45 శాతానికి పెంచింది. ఇవి ఆగస్ట్ 3 నుంచి అమలులోకి వచ్చాయి.

## నెలకు రూ. 1లక్ష పెన్షన్ కావాలా? ఇలా చేస్తే.. సాధ్యమే..



మన దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెన్షన్ పథకాలలో నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) ఒకటి. దీనిలోని ఫీచర్లు, ప్రయోజనాలు అందరినీ ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రారంభించిన పథకం. అయితే ఆ తర్వాత ఇది వేగంగా అప్ డేట్ అవుతూ విస్తరించింది. ఈ పథకాన్ని 2004లో ప్రవేశపెట్టారు. ఎస్పీఎస్ సాయిధ దళాల్లోని వారిని మినహాయించి, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత 2009 మేలో భారత పౌరులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకంలో 18ఏళ్లు నిండి 70 ఏళ్ల మధ్య ఉన్న వారు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు. భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకునేందుకు ఇది విలువైన ఎంపికగా పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఈ ఎన్‌పీఎస్ పనిచేస్తుంది. ఇది మార్కెట్-లింక్డ్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ స్కీమ్. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని అందించే కార్పస్ ను నిర్మిస్తుంది. ఇప్పుడు ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రూ. లక్ష నెలవారీ పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. అది సాధ్యమా అంటే.. అవుననే చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో ఎన్‌పీఎస్ ద్వారా నెలకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి? ఎన్ని సంవత్సరాలు పెట్టాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. రూ. 1 లక్ష నెలవారీ పెన్షన్ రావాలంటే.. మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఎన్‌పీఎస్ పెట్టుబడుల నుంచి నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందాలనుకుంటే కొన్ని అంశాలు ప్రాథమికంగా గుర్తుంచుకోవాలి. అవేంటంటే.. మీరు పెట్టుబడి ప్రారంభించే వయసు, ప్రతి ఏటా పెట్టుబడి పెంచుకుంటూ వెళ్లే ప్రణాళిక ఉండాలి. అప్పుడే మీకు అంది సాధ్యమవుతుంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఎన్‌పీఎస్ ప్రారంభించి, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందుతారు అనుకుందాం.. ఆ సమయానికి మీకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే.. మీ పెట్టుబడులు వార్షికంగా 10 శాతం పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారు. మీరు 6 శాతం వార్షిక రాబడితో యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీ మొత్తం కార్పస్లో 60 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 17,000 కంట్రీబ్యూషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో మీరు యాన్యుటీ కోసం మీ కార్పస్లో 40 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 34,000 విరాళంగా ఇవ్వాలి. ఈ రెండు రెండు సందర్భాల్లోనూ మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందుతారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వల్ల ప్రయోజనాలు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రధానమైనది పన్ను ప్రయోజనాలు. అలాగే పదవీ విరమణ కోసం క్రమపద్ధతిలో ఆదా చేసే సామర్థ్యం. క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహించడం ద్వారా, ఇది వ్యక్తులు ఆర్థికంగా సురక్షితమైన పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది.

## పదిన్నర నిమిషాల్లోనే 80శాతం చార్జింగ్.. టెస్లాను బీట్ చేసిన చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ..




విద్యుత్ శ్రేణి వాహనాల వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చార్జింగ్ సమయం. ఇదే చాలా మందిని వాటివైపు చూడకుండా చేస్తోంది. సాధారణ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఎక్కడైనా నిమిషాల్లో రీఫ్యూలింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం కొన్ని గంటల సమయం రీచార్జ్ కోసం తీసుకుంటాయి. దీనివల్ల వాటిని ఎక్కువ దూరాలకు వినియోగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపైనే ఫోకస్ పెట్టిన ప్రధాన ఎలక్ట్రిక్ వాహన తయారీ దారులు పలు వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేస్తున్నాయి. వీటిల్లో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాతో పాటు చైనాకు చెందిన బీవైడీ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటినీ కూడా తలదన్నే రీతిలో ఓ కొత్త బ్యాటరీని ఆవిష్కరించింది చైనాకు చెందిన జీక్ర్ సంస్థ. తాము తీసుకొచ్చిన ఈ బ్యాటరీలు 10శాతం నుంచి 80శాతం చార్జింగ్ కావడానికి కేవలం పదిన్నర నిమిషాలే తీసుకుంటుందని వెల్లడించింది. ఇదే సమయంలో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాకు చెందిన లేటెస్ట్ ఇన్వెన్షన్ మోడల్-3లో వినియోగంచే బ్యాటరీ ఇదే చార్జింగ్ చేయడానికి 15 నిమిషాలు పడుతుందని వివరించింది. ఈ బ్యాటరీ రేంజ్ 282 కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ ఈ బ్యాటరీలు మంచి పనితీరును అందిస్తాయని వివరించింది. దీనిని బట్టి తమ బ్యాటరీని ఎలాన్ మస్క్ టెస్లా కన్నా మెరుగైనదిగా కంపెనీ క్లయిమ్ చేసుకుందది. వచ్చే వారం కొత్త కారు.. చైనాకు చెందిన జీక్ర్ నుంచి కొత్త సెడాన్ వచ్చే వారం లాంచ్ కానుంది. 2025 జీక్ర్ 007 పేరుతో అందుబాటులోకి రానుంది. ఈ సెడాన్ లోనే జీక్ర్ రూపొందించిన అడ్వాన్స్ డ్ బ్యాటరీని అమర్చినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సినో ఆటో ఇన్ సైట్స్ డైరెక్టర్ టూ లీ మాట్లాడుతూ విద్యుత్ శ్రేణి వాహనాల మార్కెట్లో ఇక టెస్లా చార్జింగ్ టెక్నాలజీ బీట్ చేస్తూ కొత్త సాంకేతికతను జీక్ర్ రూపొందించిందన్నారు. జీక్ర్ క్లయిమ్ చేస్తున్న విషయాలు అద్భుతమనే చెప్పాలి. ఇది తప్పనిసరిగా ప్రపంచంలోనే వేగవంతమైన చార్జింగ్ టెక్నాలజీల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జీక్ర్ సంస్థ ప్రస్థానం.. చైనా కార్ల తయారీలో దిగ్గజంగా పేరున్న గీలీకి చెందిన సంస్థే ఈ జీక్ర్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ హోల్డింగ్ లిమిటెడ్, యూకేకు చెందిన లోటస్, స్వీడన్ కుచెందిన వోల్వో కూడా ఈ గ్రూపులోని సంస్థలే. దీనిని బట్టి జీక్ర్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ జీక్ర్ సంస్థకు చైనాలోనే 500 అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను ఏడాది చివరి నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో జీక్ర్ పనిచేస్తోంది. 2026 నాటికి చైనా మొత్తంలో 10,000 చార్జింగ్ స్టేషన్లు అందుబబాటులో ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించింది.

# వ్యాపారం



## ఒక్క రూపాయి కట్టకుండానే రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ ..



భారతదేశంలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నెలవారీ జీతం నుండి కొంత మొత్తం తీసివేయబడుతుంది. నెలవారీ తగ్గింపులు ఉద్యోగి పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఈ డబ్బును ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. బహుశా ఉద్యోగి తన పని జీవితమంతా పీఎఫ్ ఖాతా నుండి డబ్బు తీసుకోకపోతే అతను పదవీ విరమణ తర్వాత కూడా పెన్షన్ పొందవచ్చు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైన పథకం ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్. ఎంత బీమా కవరేజీ అందించబడింది. ఈ ప్లాన్ ప్రత్యేకతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఈపీఎఫ్‌వో ఈడీఎల్ఐ బీమా పథకం ప్రత్యేకతలు: ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో సభ్యులకు రూ.7 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీని ప్రకారం, ఈ పథకం కింద సభ్యులు బీమాను పొందేందుకు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రాథమిక వేతనం రూ.15,000 కంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రూ.6 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గత 12 నెలల ఈపీఎఫ్ సభ్యుల సగటు నెలసరి జీతం కంటే బీమా మొత్తం 35 రెట్లు ఎక్కువ. అంటే గరిష్టంగా రూ.7 లక్షల వరకు బీమా అందుతుంది. ఈ పథకంలో రూ.1,15,000గా ఉన్న బోనస్ మొత్తాన్ని గత ఏప్రిల్ నుంచి రూ.1,75,000కు పెంచడం గమనార్హం. బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి? సభ్యుడు అకాల మరణం సంభవించినట్లయితే, అతని నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దీని ప్రకారం, సభ్యుని నామినీ వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు. బహుశా నామినీ వయస్సు 18 కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు డబ్బును క్లెయిమ్ చేయవచ్చు. ఈ మొత్తాన్ని పొందడానికి డెత్ సర్టిఫికేట్, వారసత్వ ధృవీకరణ పత్రం వంటి పత్రాలు తప్పనిసరి.

## విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు.. ఆ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. సీఎంఎఫ్ ఫోన్ 1 లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హోల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. వన్ ప్లస్ 12 ఆర్ ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హోల్డర్లు ఈఎంఐ లావాదేవీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్15 ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.

# చందన



# ఫెయిర్‌నెస్ క్రీమ్‌ల వల్ల ఆ సమస్యలు ! పరిశోధనలో షాకింగ్ విషయాలు

ఇటీవల కాలంలో ఎన్నో రకాల ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు మార్కెట్లోకి వస్తున్నాయి. అందుకు తగ్గట్టు ఉండే అడ్వర్టైజ్‌మెంట్లు మహిళలను అట్రాక్ట్ చేసి మరీ కొనేలా చేస్తాయి ఈ ఫెయిర్‌నెస్ ప్రొడక్ట్‌లు. అయితే తాజా అధ్యయనంలో ఈ ఫెయిర్‌నెస్ వాడకం వల్ల ఆ సమస్యలు వస్తున్నాయంటూ షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. శాస్త్రవేత్తలు, ఆరోగ్య నిపుణులు ప్రజల ఆరోగ్యానికి హానికరమైన వాటితో ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు తయారు చేస్తారా? అని తయారీదారులపై ఫైర్ అవుతున్నారు. చర్మ సంరక్షణ ఎలా ఉన్నా.. ఆరోగ్యమే చెడి పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు ఆరోగ్యానికి నిజంగానే హానికరమా? ఎందుకని? సవివరంగా తెలుసుకుం దామా..! ఫెయిర్‌నెస్ క్రీమ్‌లంటే మహిళలకు, ముఖ్యంగా యువతకు ఎంత మక్కువ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మార్కెట్లో ఈ బ్యూటీ ప్రొడక్ట్స్‌కి ఉన్నంత డిమాండ్ మరే వ్యాపారానికి ఉండదంటే అతిశయోక్తి కాదేమో..!. అలాంటి ఈ ఫెయిర్‌నెస్ క్రీముల్లో మెర్క్యురీ కంటెంట్ ఎక్కువగా ఉంటుందట. దీని వల్ల మూత్రపిండాలకు సంబంధించిన మెంబ్రానస్ నెఫ్రోపతీ (ఎంఎన్) కేసులు భారత్‌లో ఎక్కువగా పెరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిపుణులు. అందుకు సంబంధించిన విషయం కిడ్నీ ఇంటర్నేషనల్ అనే మెడికల్ జర్నల్‌లో ప్రచురితమయ్యింది. ఈ పరిస్థితి కారణంగా మూత్రపిండాల్లో ఫిల్టరింగ్ వ్యవస్థ దెబ్బతిని ప్రోటీన్ లీకేజ్ కారణమవుతుందని చెబుతున్నారు. మూత్ర పిండాల వ్యాధి అనేది ముఖ్యంగా శరీరంలోని అంతర్గత రక్షణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీని ఫలితంగా నెఫ్రోటిక్ సిండ్రోమ్ ఏర్పడి మూత్రపిండాల రుగ్మతకు కారణమవుతుంది. దీని కారణంగా మూత్రంలో పోటీన్‌లు వెళ్లిపోవడం జరుగుతుంది. ఎలా జరుగుతుందంటే.. మనం ముఖానికి రాసుకునే ఫెయిర్‌నెస్ క్రీమ్ మూత్ర పిండాలపై ఎలా ఎఫెక్ట్ చూపుతుందంటే..?. ఆ ఫెయిర్‌నెస్ క్రీమ్‌లో వాడే పాదరసం చర్మం ద్వారా లోపలికి వెళ్తుంది. అది నేరుగా మూత్రపిండాల ఫిల్టర్ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీంతో నెఫ్రోటిక్ సిండ్రోమ్ కేసులు పెరుగుదలకు దారితీస్తుందని పరిశోధకులు డాక్టర్ సజీష్ శివదాస్ అన్నారు. అందులోనూ మార్కెట్లో వచ్చే ప్రతి ఫెయిర్‌నెస్ క్రీమ్ తక్షణమై ముఖం ఫెయిర్‌గా ఉండేలా చేసే ఫలితాల కారణంగానే ఈ పరిస్థితి ఎదురయ్యిందని అన్నారు. అంతేగాదు జులై 2021 నుంచి 2023 మధ్య కాలంలో ఇలాంటి మూత్ర పిండాల రుగ్మతకు సంబంధించిన 22 కేసులపై అధ్యయనం నిర్వహించారు. ఆయా వ్యక్తులు తేలికపాటి ఎడెమా(వాపు), నురుగతో కూడిన మూత్రం తదితర లక్షణాలు కనిపించాయని అన్నారు. అంతేగాదు వారిలో చాలామందికి మూత్రంలో ప్రోటీన్ స్థాయిలు పెరిగాయన్నారు. అలాగే ఒక రోగి మాత్ర మెదడులో రక్తం గడ్డకట్టే సెరిబ్రల్ వెయిన్ థ్రాంబోసిస్ కూడా వచ్చినట్లు తెలిపారు. అలాగే వైద్యపరీక్షల్లో 22 కేసుల్లో 68% మంది అంటే 15 మందికి న్యూరల్ ఎపిడెర్మల్ గ్రోత్ ఫ్యాక్టర్ 1 ప్రోటీన్(%చీజుూా%-1) పాజిటివ్‌గా తేలింది. అంటే వారంతా మూత్రపిండాలకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్నారని పరిశోధనలో తేలిందన్నారు. అంతేగాదు ఆ 15 మందిలో దాదాపు 13 మంది ఈ లక్షణాలు కనిపించక మునుపే తాము ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు వాడినట్లు అంగీకరించారు. మిగతా ఇద్దిరిలో ఒకరు సాంప్రదాయ స్వదేశీ క్రీములను వాడినట్లు తెలిపారు.ల మరోకరికి ఆ చరిత్ర కూడా లేదు. అయితే ఆయా రోగులు ఈ ఫెయిర్‌నస్ క్రీమ్‌లు వాడటం మానేసిన తర్వాత మూత్రిపిండాల వ్యాధి అదుపులో ఉన్నట్లు తేలింది. అంతేగాదు ఆయా ఫెయిర్‌నెస్ క్రీమ్‌ల ఉత్పత్తులు ప్రజారోగ్యాన్ని ఎలా ప్రమాదంలో పడేస్తున్నాయి అనేందుకు ఈ తాజా పరిశోధనే ఉదహరణ అని తెలిపారు. ముఖ్యంగా సినీ సెలబ్రిటీలు ఈ ఉత్పత్తులను సమర్థించడం, పైగా ఇది బహుళ బిలియన్ డాలర్ల పరిశ్రమ కావడం వల్ల అధికారులెవరూ ఈ ఉత్పత్తులకు అడ్డకట్టవేసే సాహసం చేయడం లేదని ఆరోపించారు. ఇక్కడ కేవలం చర్మ సంరక్షణ, మూత్ర పిండాల సమస్య కాదు. ఇందులో ఉపయోగించే పాదరసం ప్రజల ఆరోగ్యానికి ఎంత ప్రమాదకం మైనదనేది గుర్తించడం తోపాటు ఈ హానికరమైన ఉత్పత్తులకు అడ్డుకట్టవేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ఆరోగ్య నిపుణులు.

# స్ట్రాంగ్‌గా ఉంటేనే మనుగడ



సాధారణంగా ఇళ్లలో ఆడవాళ్లే వంటలు చేస్తారు. వృత్తిపరంగా చూస్తే మగ చెఫ్‌లే ఎక్కువ కనిపిస్తారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లో ఉంటున్న చెఫ్ నిఖితా ఉమేష్‌ను అడిగితే... "నేను చెఫ్‌గా ఈ వృత్తిని ఎంచుకోవాలనుకున్నప్పుడు 'గిన్నెలు కడగడానికి వెళుతున్నావా' అని వ్యంగ్యంగా అన్నవాళ్లే ఇప్పుడు నా వంటలు రుచి చూసి చూసి తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు" అని వివరించారు. మాస్టర్ చెఫ్ ఇండియా (తెలుగు) జ్యూరీ ప్యానెల్‌లో స్థానం దక్కించుకున్న నిఖిత ఉమేష్ ఎన్నో విషయాలు ఇలా మన ముందుంచారు. "చదువుకునే రోజుల్లో టీవీలో మాస్టర్ చెఫ్ ఆస్ట్రేలియా చూసేదాన్ని. ఇంట్లో రకరకాల వంటలు ప్రాక్టీస్ చేసేదాన్ని. ఆ ఆసక్తితోనే హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్స్ చేశాను. దుబాయ్, సింగపూర్‌లలో శిక్షణ కోసం రెండేళ్లపాటు పనిచేశాను. పేస్ట్రీ ప్రొఫెషనల్ అండ్ మాస్టర్ చాకోలేటియర్‌గా హైదరాబాద్‌లో ఏడేళ్లు పని చేశాను. అలా హైదరాబాద్ పేస్ట్రీ చెఫ్‌గా, క్యుజిన్ డిజైనర్‌గా పేరొచ్చింది. ఏడాది క్రితం హైదరాబాద్‌లో మావారితో కలిసి మూడు పేస్ట్రీ బ్రాంచ్‌లు ఏర్పాటు చేశాను. ఏ రంగమైనా మనల్ని మనం నిత్యం నిరూపించుకుంటూనే ఉండాలి. అందులోనూ ఆహారం విషయానికి వస్తే మరీ ప్రత్యేకం. ఇంట్లో తిన్నవారు ఆ వంట రుచి చెప్పేంతవరకు వంట వండినవారు ఒక తెలియని ఒత్తిడిని పీలవుతుంటారు. అలాగే, మేం ప్రతి రోజూ మా పాకశాస్త్ర ప్రావీణ్యంతో ఎంతోమందికి చేరవవుతుంటాం. కాబట్టి, ఈ రంగంలోనూ ఒత్తిడి ఉంటుంది. నైపుణ్యంతోపాటు రుచిగా అందించాలనే భావన కూడా మమ్మల్ని గెలిపిస్తుంటుంది. వర్క్ బాగుంటేనే... ఐటీసీ హొటల్స్‌లో చెఫ్‌గా వర్క్ చేసినప్పుడు నా వయసు 22 ఏళ్లే. టీమ్‌లో పద్దెనిమిది మంది చెఫ్స్ ఉండేవారు. అందరూ మగవాళ్లే. అందులో సీనియర్స్ కూడా ఉండేవారు. నా వర్క్ బాగుంటేనే వారందరూ నన్ను గౌరవిస్తారు. ఈ విషయంలో ఎప్పుడూ నేను అలర్ట్‌గా ఉండేదాన్ని. వారికి తగిన సూచనలు ఇస్తూ ఏడేళ్లు పనిచేశాను. ఈ వర్క్‌లో శారీరక శ్రమతో పాటు టైమ్‌కు సంబంధించిన సమస్యలు కూడా ఉంటాయి. ఎక్కువ గంటలు పని చేయాల్సి ఉంటుంది కాబట్టి కుటుంబం కూడా సపోర్ట్‌గా ఉండాల్సి ఉంటుంది. నిజానికి ఇళ్లలో వంటలు చేసేవాళ్లు ఆడవాళ్లే కానీ. హొటల్స్‌లో వృత్తిపరంగా చెఫ్‌లుగా ఉన్న మహిళల శాతం మాత్రం తక్కువగానే ఉంది. కొత్తగా నేర్చుకుంటూ.. నేను బెంగళూరులో పుట్టి పెరిగాను. అమ్మ ప్రభ డిఫెన్స్‌లో సీనియర్ అడ్మిన్ ఆఫీసర్, నాన్న ఉమేష్ ఎల్ఐసీ రిటైర్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్. నేను కన్నడ అమ్మాయిని కాబట్టి తెలుగు రాదు. మాస్టర్ చెఫ్ ఇండియా అవకాశం వచ్చాక తెలుగు నేర్చుకున్నాను. అందుకు ఆన్‌లైన్ క్లాసెస్ తీసుకున్నాను. చెఫ్ కమ్యూనిటీ నుంచి ఎవరో నన్ను రికమండ్ చేసి ఉంటారు. ఆ విధంగా నాకు జ్యూరీలో సభ్యురాలిగా ఉండే అవకాశం లభించింది. పనిలో చూపించే శ్రద్ధ, తపన మనల్ని విజయమార్గంలో తప్పక నడిపిస్తుంది" అని వివరించారు ఈ మాస్టర్ చెఫ్. ఆమె అనుభవ పాఠాలు మరికొందరికి విజయ సోపానాలు అవుతాయి కదా...

# పల్లవించిన రక్షణ



బాలికల అక్రమ రవాణా' ఈ హెడ్డింగ్‌తో వార్తలు కనిపిస్తూనే ఉంటాయి. 'అయ్యో' అనుకుని మరో వార్తలోకి వెళ్లిపోవడం కూడా చాలా మామూలుగా జరిగిపోతూనే ఉంటుంది. మన కళ్ల ముందు ఉండే అమ్మాయిని ఎవరో అపహరించుకుని వెళ్లారని తెలిస్తే మనసంతా పిండేసినట్లవుతుంది. రోజులపాటు బాధపడతాం. కానీ ఏమీ చేయం. అక్రమాల మీద గళమెత్తలేకపోయి నప్పటికీ కనీసం నోరు తెరిచి మనకు తెలిసిన విషయాన్ని చెబితే ఆ సమాచారం దర్యాప్తుకు దోహదమవుతుందని తెలిసినా పోలీసు ముందు పెదవి విప్పడానికి భయం. కానీ, అస్సాంకు చెందిన పల్లవి ఘోష్ అలా చూసి ఊరుకోలేదు. పన్నెండేళ్ల వయసులో ఆమె కళ్ల ముందు జరిగిన ఓ సంఘటన ఆమెను కదిలించింది. సమాజానికి అంకితమయ్యేలా ఆమెను ప్రభావితం చేసింది. అప్పుడు పల్లవి ఘోష్‌కు పన్నెండేళ్లు. ఆమె నివసిస్తున్న గ్రామానికి సమీపంలో ఉన్న మరో చిన్న గ్రామానికి చెందిన బాలికను దుండగులు అపహరించుకు వెళ్లడం ఆమె కంట పడింది. పెద్దగా అరుస్తూ పెద్దవాళ్లను అప్రమత్తం చేయడం ద్వారా ఆ బాలికను రక్షించగలిగింది పల్లవి. ట్రాఫికింగ్‌ని స్వయంగా చూడడం ఆమెకది తొలిసారి. కానీ బాలికలు, మహిళల అక్రమ రవాణా పట్ల అస్పష్టంగానైనా కొంత అవగాహన ఉందామెకి. అక్రమ రవాణాను నిరోధించాలని ఆ వయసులోనే నిర్ణయించుకుంది పల్లవి. వయసు పెరిగేకొద్దీ ఆమెలో ట్రాఫికింగ్ పట్ల స్పష్టమైన కార్యాచరణ రూపుదిద్దుకుంది. 'ఇంపాక్ట్ అండ్ డైలాగ్ ఫౌండేషన్' స్థాపించి బాలికలు, మహిళల కోసం పని చేయడం మొదలుపెట్టింది. వేదిక మీద ప్రసంగం చాలదు! "బాలికలకు పొంచి ఉన్న ప్రమాదం గురించి వివరించి చెప్పడానికి, ఆ బారిన పడకుండా కాపాడడానికి వేదికల మీద ఎన్ని ప్రసంగాలు చేసినా వాటితో అనుకున్న లక్ష్యం నెరవేరట్లేదని కొద్దికాలంలోనే తెలిసింది. ఇలా ప్రసంగాలతో కనీసం ఆలోచననైనా రేకెత్తించగలుగుతున్నానా అనే సందేహం కూడా కలిగింది. అప్పటి నుంచి నేరుగా ఇంటింటికీ వెళ్లి తలుపు కొట్టడం మొదలుపెట్టాను. వాళ్ల ఉద్ధరణ కోసం నిజంగా చేయాల్సిన పని ఏమిటనేది అప్పుడు తెలిసింది. మహిళలు గతంలోకి వెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని, జరగబోయి తప్పించుకున్న దురాగతాలను ఏకరువు పెట్టారు. ప్రమాదాలు ఎన్ని రకాలుగా చుట్టుముడతాయనే విషయాన్ని వారికి విడమరిచి చెప్పడంతోపాటు ప్రమాదాన్ని శంకించినప్పుడు రక్షణ కోసం ఏమి చేయాలో వివరించాను. కొన్ని ఇళ్ల నుంచి అప్పటికే మాయమైపోయిన బాలికల అన్వేషణ కోసం పోలీస్ శాఖను ఆశ్రయించాను. అలాగే సమాజాన్ని చైతన్యవంతం చేసే క్రమంలో కానిస్టేబుళ్లను భాగస్వాములను చేశాను. వారిని దగ్గరగా చూడడం, వారు చెప్పే ధైర్యవచనాలను వినడం ద్వారా బాలికలు తమకు ప్రమాదం ఎదురైనప్పుడు నిర్భయంగా పోలీసుల సహాయాన్ని కోరగలుగుతారు. ఇలా ఎన్నో ప్రయత్నాల ద్వారా అక్రమ రవాణా పట్ల బాలికల్లో చైతన్యం తీసుకువచ్చాను. అపహరణకు గురైన పదివేలకు పైగా బాలికలను తిరిగి వారి ఇళ్లకు చేర్చగలిగాను. అంతటితో సరిపోదని ఆ తర్వాత తెలిసింది. రక్షించిన బాలికలకు ఉపాధి కూడా కల్పించాలి. ఆ పని చేయలేకపోతే ట్రాఫికింగ్ మాఫియా పని పేరుతో ఆ బాలికలను తిరిగి తమ గుప్పెట్లోకి తీసుకుపోతుంది. అందుకోసం మా ఫౌండేషన్ ద్వారా వారికి పనుల్లో శిక్షణ ఇచ్చి పని కల్పించడం కూడా మొదలు పెట్టాను. పది వేలకు పైగా బాలికలను కాపాడడంతోపాటు 75 వేల మందిలో చైతన్యం తీసుకురాగలిగాను. వారి భవిష్యత్తు అంధకారంలోకి తోసేసే ముఠాల నుంచి వారికి జాగ్రత్తలు తెలియచేశాను. కానీ మాఫియా ముఠాలను కూకటి వేళ్లతో పెకలించి వేయడం అనే పనిని ప్రభుత్వాలు చేయాలి. అప్పుడే ఈ భూతం తిరిగి నిద్రలేవకుండా ఉంటుంది" అని వివరించింది పల్లవి ఘోష్.

## క్యాన్సర్ కారకాలుగా టూత్ పేస్టులు.. జాగ్రత్త!!

సహజంగా మనం మార్కెట్లో దొరికే రకరకాల టూత్ పేస్ట్ లను ఉపయోగిస్తూ ఉంటాం. అయితే ఏ టూత్ పేస్ట్ లో ఏమి కలిసింది? ఎలాంటి డేంజరస్ రసాయనాలు ఉన్నాయి? అనేది మాత్రం ఎవరం పరిశీలించాం. అయితే టూత్ పేస్టులు కూడా నోటి క్యాన్సర్ కు కారణం అన్న విషయాన్ని ఇటీవల అధ్యయనాలు వెల్లడించాయి. టూత్ పేస్టులతో క్యాన్సర్ ప్రమాదం మనం ఉపయోగించే టూత్ పేస్టులలో బ్రష్ చేసేటప్పుడు నురగ రావడానికి, సులభంగా బ్రష్ కదలడానికి వీలుగా సోడియం లారిల్ సల్ఫేట్ అనే రసాయనాన్ని కలుపుతారు. ఈ రసాయనం మన చర్మంపై దురదలకు, నోటిపూతకు కారణమవుతుంది. హార్మోన్లను కూడా డిస్టర్బ్ చేస్తుంది. ఇక మరికొన్ని టూత్ పేస్ట్ లలో డైతనోలమైన్ అనే రసాయనం ఉంటుంది. ఈ రసాయనం హార్మోన్ల అసమతుల్యతకు, కిడ్నీ, లివర్ వ్యాధులకు, ఊబకాయానికి, క్యాన్సర్ కు కారణం అవుతుంది. టూత్ పేస్టులు కొంటున్నారా? జాగ్రత్త ఇక టూత్ పేస్ట్ ను నురుగు వచ్చేలా చేయడానికి డి ఈ ఏ అనే రసాయనాన్ని వాడుతారు. ఇది కూడా మన ఆరోగ్యానికి ప్రమాదకరమైనదని చెబుతున్నారు. అయితే శాస్త్రవేత్తల అధ్యయనంలో డైతనోలమైన్ అనే రసాయనం క్యాన్సర్ కారకంగా గుర్తించారు. అందుకే టూత్ పేస్టులను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది. టూత్ పేస్టులపై రంగుల కొలతలు టూత్ పేస్ట్ ల పైన ఎరుపు,ఆకుపచ్చ, నలుపు, నీలం రంగు కొలతలను ఇస్తారు. కొలతలను అర్థం చేసుకొని టూత్ పేస్ట్ లను కొనుగోలు చేయాలి. ఇక వీటి అర్థం చూస్తే ఎరుపురంగు టూత్ పేస్టులు రసాయనికంగా కొద్దిగా మిళితమైన టూత్ పేస్టులు, ఆకుపచ్చరంగు కొలత టూత్ పేస్టులు సహజసిద్ధమైన టూత్ పేస్టులు, ఇక బ్లూమార్క్ ఉన్న టూత్ పేస్టులు కొంత సహజసిద్ధమైన కొంత, రసాయనాలు మిళితమైన టూత్ పేస్టులు అని చెప్తున్నారు. బ్లాక్ మార్క్ ఉన్న టూత్ పేస్టులు డేంజర్ .. క్యాన్సర్ ప్రమాదం బ్లాక్ మార్క్ కొలత ఉన్న టూత్ పేస్టులు పూర్తిగా రసాయనాలతో తయారైన టూత్ పేస్టులు. కాబట్టి సహజసిద్ధమైన టూత్ పేస్ట్ లు కొనుగోలు చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి. రసాయనాలతో కూడిన టూత్ పేస్ట్ లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది వాటిని కొనుగోలు చేయకుండా ఉంటేనే మంచిది. ప్రతి ఒక్కరు టూత్ పేస్ట్ ల విషయంలో తగిన జాగ్రత్త తీసుకోవాలి.

# ఈ గింజలు రోజూ తింటే ఒంట్లో కొవ్వు కరిగిపోతుంది తెలుసా..?



ఈ మధ్య హై కొలెస్టరాల్ సమస్య ఎక్కువవుతోంది. చాలామంది ఈ అధిక కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో తెలుసుకుందాం.. ఈ మధ్య హై కొలెస్టరాల్ సమస్య ఎక్కువవుతోంది. చాలామంది ఈ అధిక కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో తెలుసుకుందాం.. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా ఉపయుక్తం. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజలల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి. అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తో పాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

# తేనె దివ్యౌషధమే..!

## ఇలా వాడితే విషంతో సమానమట..? తస్మాత్ జాగ్రత్త..



తేనె వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలుసు.. కానీ, దాని ప్రతికూల అంశాల గురించి చాలా మందికి తెలియదు.తేనెలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి ఆరోగ్యానికి అవసరమైన అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది.అందువల్ల శరీరంలోని అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో తేనె ఎంతో మేలు చేస్తుంది. అందుకే తేనెను అమృతంలా భావిస్తారు.ఆయుర్వేదం అనేక విధాలుగా తేనెను ఉపయోగిస్తారు.తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇది ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లను శరీరం నుండి దూరంగా ఉంచుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది తేనెపై ఆధారపడుతుంటారు.చక్కెర తినడం వల్ల బరువు పెరుగుతారు. అందుకే తీపి కోసం చాలా రకాలుగా తేనెను వినియోగిస్తుంటారు.అయితే తేనె ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని ఎంత మందికి తెలుసు.?నమ్మడం కష్టమే కానీ, ఇది నిజమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. 1. తేనెలో చక్కెర, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నందున మీ రోజువారీ ఆహారంలో ఎక్కువ తేనెను తీసుకోవడం వల్ల మీ బరువు వేగంగా పెరుగుతుంది. దానివల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా పెరుగుతాయి.కాబట్టి మోతాదుకు మించి తేనెను తీసుకోవడం వల్ల బరువు పెరిగే చాన్స్ ఉందని అధ్యయనాలు తేల్చాయి. 2. తేనె ప్రభావం వేడిని కలిగిస్తుంది..కాబట్టి మీరు మీ ఆహారం, పానీయాలలో చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగిస్తే, అది మీ జీర్ణక్రియను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి.ఇది మీ జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. కడుపు నొప్పిని కలిగిస్తుంది.తేనెను అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో మంట సమస్య కూడా పెరిగే చాన్స్ ఉందట. మెల్లమెల్లగా జీర్ణ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. 3. తేనె ఎక్కువగా తినడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.దీంతో మధుమేహం బారిన పడే అవకాశం కూడా ఉంది. కాబట్టి అన్ని ఆహార పానీయాలలో తేనెను ఉపయోగించవద్దు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు తేనె చాలా హానికరం.తేనె అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుతుంది. ఇది ఇన్సులిన్‌ను కూడా తగ్గించదు.రక్తంలో చక్కెర సమస్యలు ఉన్నవారు తేనెను తీసుకోకపోవడమే ఉత్తమం. 4. తేనె ఎక్కువగా తీసుకోవడం వల్ల మీలో హైపర్ టెన్షన్ సమస్య వస్తుంది.ఇది మీకు అలెర్జీ సమస్యలను కూడా కలిగిస్తుంది. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి.కానీ దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు కావచ్చు. 5. తేనె మీ దంతాలకు కూడా హానికరం. తేనె తాగేప్పుడు అది మన దంతాలలో అంటుకుంటుంది.దీనివల్ల ఆ ప్రాంతంలో పళ్ల చుట్టూ బ్యాక్టీరియా ఏర్పడుతుంది. ఈ బ్యాక్టీరియా దంతాలు, చిగుళ్ళకు హాని చేస్తుంది. క్రమంగా దంతాలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. అలాగే, ఎక్కువ వేడి నీటిలో తేనె ఎప్పుడు తాగకూడదు. గోరువెచ్చని నీటిలో కలుపుకోవాలే గానీ అలా అస్సలు తాగొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు



### బ్లడ్ క్యాన్సర్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయి..

## ఈ వ్యాధికి చికిత్స ఏమిటి?



గత దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ చాలా ముఖ్యం. ఎందుకంటే క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి శరీరంలోని ఏ భాగానైనా రావచ్చు. రక్తంలో క్యాన్సర్ వస్తే దానిని బ్లడ్ క్యాన్సర్ అంటారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ కేసులు వస్తుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. గత దశాబ్దంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు 20 శాతం పెరిగాయి. బ్లడ్ క్యాన్సర్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో రక్తంలో కణాలు వేగంగా పెరగడం, వయసు పెరగడం, ఈబీవీ వైరస్, బెంజీన్‌కు గురికావడం ప్రధానమైనవి. బ్లడ్ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్ వివిధ రకాల రక్త క్యాన్సర్. రక్త క్యాన్సర్ లక్షణాలు పదేపదే జ్వరం రావడం చల్లని అనుభూతి స్థిరమైన అలసట బలహీనతజి రాత్రి చెమటలు కడుపు నొప్పి తలనొప్పిజి శ్వాసకోస ఇబ్బంది లుకేమియా చికిత్స మారింగో ఆసియా హాస్పిటల్‌లోని హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డాక్టర్ మీట్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. దాని చికిత్స కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కూడా చేస్తారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 2,500 నుండి 3,000 బీఎంటీలు చేస్తున్నారు. వీటి సంఖ్య పెరిగింది. కానీ నేటికీ భారతదేశంలో కేవలం 10% జనాభాకు మాత్రమే రక్త సంబంధిత వ్యాధుల లక్షణాలు, చికిత్స గురించి తెలుసు. రక్త రుగ్మతలు క్యాన్సర్ ప్రాణాంతక రూపాలలో ఒకటి. ఇది జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా ఈ వ్యాధులను శాశ్వతంగా నయం చేయవచ్చని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. బీఎంటీ ఎలా జరుగుతుంది? బీఎంటీతో అనేక రకాల సమస్యలు నయమవుతాయి. ఇది రక్త క్యాన్సర్, తలసేమియా, కొన్ని స్వయం ప్రతిరక్షక రుగ్మతలను కూడా నయం చేస్తుంది. ఇది కాకుండా బీఎంటీ మెదడు కణితులకు కూడా ఉపయోగించబడుతుంది. బీఎంటీ అవసరమయ్యే రోగులలో 6 నెలల వయస్సు నుండి ప్రతి నెలా రక్తమార్పిడి చేయించుకునే వారు ఉంటారు. ఇది కాకుండా, రక్తహీనత రోగులు, అలసట, నిరంతర జ్వరం లేదా శరీరంపై రక్తస్రావం మచ్చలతో బాధపడుతున్న వ్యక్తులు కూడా బీఎంటీతో చికిత్స పొందవచ్చు.

## శరీరంలోని ఈ ప్రాంతాల్లో వాపు కనిపిస్తే కిడ్నీలు చెడిపోతున్నట్లేనట..! బీకేర్‌ఫుల్..

కిడ్నీల ఆరోగ్యంలో కాస్త తేడా వచ్చినా మొత్తం శరీరం పరిస్థితి మరింత దిగజారుతుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలోని అన్ని ప్రధాన అవయవాలు ప్రభావితమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మూత్రపిండాలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల కిడ్నీలు దెబ్బతింటున్నాయి. అయితే, మూత్రపిండాలు దెబ్బతినడం ప్రారంభించినప్పుడు, శరీరం అనేక రకాల సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. వాపు కూడా కిడ్నీ దెబ్బతినడానికి ఒక లక్షణం కావచ్చు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా, శరీరంలోని అనేక భాగాలలో వాపు ఏర్పడుతుంది. దీన్ని సరైన సమయంలో అర్థం చేసుకుంటే పెను ప్రమాదాన్ని నివారించవచ్చు. కిడ్నీ దెబ్బతినడం వల్ల శరీరంలో ఏయే భాగాలు (వాపు) ఉబ్బిపోతాయో తెలుసుకోండి.. ఈ ప్రాంతాల్లో వాపును విస్మరించకండి.. పాదాలలో వాపు: పాదాలు లేదా చీలమండలలో వాపు ఉంటే, అది కిడ్నీ దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు సరిగ్గా పని చేయనప్పుడు, కాళ్ళలో ద్రవం (నీరు) చేరడం ప్రారంభమవుతుంది. దాని కారణంగా అవి వాపు ప్రారంభమవుతుంది. కారణం లేకుండా పాదాల్లో వాపు వస్తే వెంటనే అప్రమత్తమై వైద్యుడిని సంప్రదించాలి. ముఖం మీద వాపు: మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల ముఖంలో కూడా వాపు ప్రారంభమవుతుంది. ఈ లక్షణాన్ని కూడా అస్సలూ విస్మరించకూడదు. అయితే, ముఖం మీద వాపుకు అనేక కారణాలు ఉండవచ్చు. అందువల్ల, నిజమైన కారణాన్ని తెలుసుకోవడానికి మీరు సరైన సమయంలో వైద్యుడిని సందర్శించాలి. చేతుల్లో వాపు: చేతుల్లో వాపు, వేళ్లలో నొప్పి తరచుగా ఉంటే.. జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ఇవి కూడా మూత్రపిండాల వైఫల్యానికి సంకేతాలు కావచ్చు. వేళ్లలో వాపు ఉంటే, వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులో వాపు: కిడ్నీలు సక్రమంగా పనిచేయక వాటిల్లో లోపం ఏర్పడినప్పుడు కడుపులో వాపు కూడా రావచ్చు. మీరు చాలా కాలంగా కడుపులో ఒక వైపు వాపు, నొప్పిని అనుభవిస్తున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోవాలి.. కళ్ళ మీద వాపు: కళ్లలో వాపు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ తరచూ కళ్ల చుట్టూ వాపు ఉంటే దానిని విస్మరించకూడదు. ఎందుకంటే కిడ్నీ ఫెయిల్యూర్ వల్ల కళ్ల కింద వాపు సమస్య రావచ్చు. దీనిని పెరియోర్బిటల్ ఎడెమా అని కూడా అంటారు. అటువంటి లక్షణాలు కనిపిస్తే, వైద్యుడిని సంప్రదించాలి.



## ఊరగాయ నూనెను ఎప్పుడైనా ఇలా ట్రై చేశారా..

### ప్రయోజనాలు చూస్తే షాక్ అవుతారు..



వేసవి కాలం వచ్చిందంటే చాలు మన ఇండల్లో పెద్దవారు ఎప్పుడేప్పుడు ఊరగాయ పెట్టాలా అని తెగ తొందరపడుతుంటారు. అటువంటి ఊరగాయ పెట్టడానికి కావలసిన పదార్థాలు సేకరించుకొని ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం దానికే కేటాయిస్తుంటారు. సరే ఊరాగయ తయ్యారు చేయడం పుర్తి అయింది అనుకుందాం. ఒక్కోసారి ఈ ఊరగాయలో నూనె ఎక్కువ అవుతూ ఉండటంతో కొంతమంది తిరిగి వాడిన నూనెను ఉపయోగించడం ఇష్టంలేకనో, తెలియకనో వ్యర్థపదార్థం అనుకోని దానిని పడేస్తుంటారు. అలా పడేసే నూనెవల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే షాక్ అవుతారు. సన్ బర్న్.. ఎక్కువగా బయట ఎండలో తిరిగేవారు, సన్ లైట్?లో పనిచేసేవారు ఎంత సన్?స్క్రీన్ లోషన్స్ వాడినా కూడా సన్ బర్న్ సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఒక కాటన్ బాల్ తీసుకుని అందులో ఈ ఊరగాయ నూనెను అద్ది సన్ బర్న్ అయిన చోట లేపనంగా పూస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇలా తరచూ చేయడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కీళ్ల నొప్పులు.. చాలా మంది వ్యాయమం చేసివచ్చిన తరువాత ఒక గ్లాసులో వెనిగర్?, తెనె, ఊరగాయ నూనె కలిపి సేవించడం వల్ల కండరాలలో నొప్పి, జాయింట్ పెయిన్స్, తిమ్మిరి సమస్యలకు ఇట్టే చెక్ పెట్టవచ్చు. గుండెల్లో మంట.. రోజు రాత్రి భోజనానికి ముందు ఒక స్పూన్ ఈ ఊరగాయ నూనెను తీసుకోవడం వల్ల గుండెల్లో మంటను, యాసిడ్ రిఫ్లెక్ట్?ను నిరోధించవచ్చు. బరువు తగ్గడం.. ఒక గ్లాస్‌లో ఊరగాయ నూనెతొ వెనిగర్?ను కలిపి మార్నింగ్ డ్రింక్?లా తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి బరువు తగ్గడంలో దోహదపడుతుంది. గొంతు నొప్పి.. మీరు గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలను అనుభవిస్తున్నప్పుడు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనెను తీసుకోవాడం ద్వారా రసంలోని ఆమ్లాలు కాఫ్ సిరప్?లాగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు.. డయాబెటిస్ ఉన్నవారు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె రాత్రి భోజనానికి ముందు తీసుకోవాడం ద్వారా మీ బ్లడ్ షుగర్ సరైన స్థాయిలో నియంత్రింపజేయవచ్చు. హ్యాంగోవర్.. మద్యం తగిన తరువాత హ్యాంగోవర్ నుంచి విముక్తి కోసం ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె సేవించాలి. ఇలా చేయడం వల్ల ఆ జ్యూస్‌లో ఉండే సోడియం పొటాషియం ఖనిజాలు చురుగ్గా పనిచేసి డీహైడ్రేట్ కు గురికాకుండా సహాయపడుతుంది.

## డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.

### తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది.ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి.శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది. హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.



## గోపీచంద్ సినిమా కోసం నలుగురు డైరెక్టర్లు

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్-లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



## ఏసుబాయిగా రష్మిక

### ఆకట్టుకుంటున్న న్యూగెటప్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.



## విజయ్ సినిమా టీజర్ రెడీ

ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో సినిమా కూడా చేస్తున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది.

## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి వచ్చిన సినీహీరో నాగచైతన్య

టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.





## ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సైఫ్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. గత వారం సైఫ్ ఇంటికి చోరీకి వచ్చిన దుండగుడు నటుడిపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి అనంతరం తీవ్ర గాయాలతో లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆరు రోజుల చికిత్స అనంతరం ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు వైద్యులు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈనెల 16న సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరుసార్లు సైఫ్‌ను దుండగుడు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నటుడికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. మరోవైపు సైఫ్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.

## బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం : దిల్‌రాజ్ భార్య

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు. దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి



## హైదరాబాద్ సీపీ మళ్లీ ఫిర్యాదు చేసిన మాధవీలత

బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిందని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు. జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని అప్పట్లోనే ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ‘ చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com